RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీ గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 209 పేజీలు:08 గురువారం15 జనవరి2026




## బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు....

ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల్లో పొత్తుపై తమిళగ వెట్రి కళగం పార్టీ రియాక్ట్ అయింది. రాజకీయంగా తమను అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్డీయేతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని టీవీకే డిప్యూటీ జనరల్ సెక్రటరీ నిర్మల్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. టీవీకేను కూల్చడానికి ఎన్ని కుట్రలు చేసినా తమ పార్టీ సిద్ధాంత వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని వెల్లడించారు. టీవీకేకు బీజేపీ సిద్ధాంత శత్రువు అయితే డీఎంకే రాజకీయ శత్రువని పేర్కొన్నారు.

## ఆరోగ్యం కంటే డబ్బు ముఖ్యంకాదు..




ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీలో విపరీతంగా పెరిగిపోయిన వాయు కాలుష్యం, క్రీడా ప్రాంగణాల్లోని అపరిశుభ్రత ఇప్పుడు అంతర్జాతీయ బ్యాడ్మింటన్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. దీనివల్ల ప్రపంచ నంబర్-2 ఆటగాడు ఆండర్స్ ఆంటోన్సెన్ ఏకంగా టోర్నమెంట్ నుంచి తప్పుకోవడం సంచలనం సృష్టించింది. డెన్మార్క్ స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఆండర్స్ ఆంటోన్సెన్ వరుసగా మూడో ఏడాది 'ఇండియా ఓపెన్ల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు. ఢిల్లీలోని గాలి నాణ్యత అత్యంత దారుణంగా ఉందని, ఇక్కడ ఆడటం తన ఆరోగ్యానికి క్షేమకరం కాదని అతను సోషల్ మీడియాలో పేర్కొన్నాడు. టోర్నమెంట్ నుంచి అర్ధాంతరంగా తప్పుకున్నందుకు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ అతనికి 5000 అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 4.15 లక్షలు) జరిమానా విధించింది. ఆరోగ్యం కంటే డబ్బు ముఖ్యం కాదని ఆంటోన్సెన్ ఆవేదన వ్యక్తం చేశాడు.

## మకర జ్యోతి దర్శనం..

### అయ్యప్ప నామంతో మార్మోగిన శబరిమల..

ప్రజా గొంతుక డెస్క్ ప్రసిద్ధ అయ్యప్ప క్షేత్రం శబరిమలలో మకర సంక్రాంతి సందర్భంగా అపురూపమైన ఆధ్యాత్మిక ఘట్టం ఆవిష్కృతమైంది. మకరజ్యోతి దర్శనంతో శబరిగిరులు భక్తుల జయజయధ్వానాలతోమార్మోగిపోయాయి.పొన్నంబల మేడు కొండశిఖరాలపై మకరజ్యోతి మూడు సార్లు ప్రకాశించడంతో అక్కడి వాతావరణం పూర్తిగా భక్తిమయంగా మారింది. ఈ దివ్య ఘట్టాన్ని కళ్లారా వీక్షించేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరాగా, అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని నియంత్రించారు








## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

ప్రజా గొంతుక డెస్క్రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది.రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీల్లో జనరల్ కేటగిరిలో 30, జనరల్ మహిళలకు 31, బీసీ జనరల్ 19, బీసీ మహిళలకు 19, ఎస్సీ జనరల్ 9, ఎస్సీ మహిళకు 8, ఎస్టీ జనరల్ 3, ఎస్టీ మహిళలకు 2 స్థానాలు కేటాయించింది. ఇక రాష్ట్రంలోని 10 కార్పొరేషన్లలో జనరల్ 1, జనరల్ మహిళలకు 3, బీసీ జనరల్ , బీసీ మహిళ 1, ఎస్సీ, ఎస్టీలకు చెరొకటి చొప్పున స్థానాలు కేటాయించింది

## 19 నుంచి నూతన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలకు పల్లె పాలనతో పాటు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 19 నుంచి సర్పంచులకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయతీ అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో సర్పంచులకు ఈ నెల 19 నుంచి రెసిడెన్షియల్ పద్ధతిలో 5 రోజుల పాటు గ్రామాల పరిపాలనపై శిక్షణ ఇవ్వనున్నారు. అందరికీ ఒకేసారి కాకుండా వంద మందికి ఒక బ్యాచ్ చొప్పున విభజించి ఐదు విడతలుగా అవగాహన తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 12,702 మంది సర్పంచిలతో పాటు ఉపసర్పంచిలు వార్డు మెంబర్లు ఈ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.జిల్లాల వారీగా శిక్షణా కేంద్రాలు, రిసోర్స్ పర్సన్లు, సమావేశాల షెడ్యూల్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.




## ఛత్తీస్‌గఢ్‌లో 29 మంది మావోయిస్టుల లొంగుబాటు



ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు.దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయిస్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15
జనవరి2026

# సంక్రాంతి కళ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కల్లాపి చల్లిన వాకిళ్లు.రంగురంగుల ముగ్గులు
ముంగిట నిలిచిన గంగిరెద్దులు
హరిదాసు కీర్తనలు
భోగిమంటల వెచ్చదనం.కొత్త బియ్యపు పొంగలి
రైతు ముఖంలో చిరునవ్వు
సంక్రాంతి పండుగ నింపాలి
మన జీవితాల్లో సంతోషాల క్రాంతి
పసిడి వర్ణపు వెన్నెలలు
పైరు గాలిలో రాగాలు
కష్టజీవి కళ్ళల్లో కనకాభిషేకపు మెరుపులు
అంబరాన్నంటే గాలిపటాలు.పందెపు కోళ్ల పంతాలు
సకల సంపదనిచ్చే సంక్రాంతి పండుగ నింపాలి
మన జీవితాల్లో సంతోషాల క్రాంతి
మంచు తెరల మౌనరాగం... పొద్దుపొడుపు కిరణం
కోయిలమ్మల కుహు కుహులు.పల్లె తల్లికి ఆభరణం
పాతను విడిచి కొత్తను తెచ్చే.భోగి భాగ్యలహేళ
లోకానికి అంతటికి వెలుగునిచ్చే.. మకర సంక్రాంతి వేళ
సంక్రాంతి పండుగ నింపాలి
మన జీవితాల్లో సంతోషాల క్రాంతి

బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల.

# ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన కేతావత్ గణేష్ నాయక్



టెక్నీషియన్లకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వ ఉద్యోగిగా గణేష్ నాయక్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండా నివాసి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యారు.. గణేష్ నాయక్ మాట్లాడుతూ.. 1257 పోస్టులు ప్రభుత్వం వేయగా అందులో..2332 వేలమంది ఎగ్జామ్ రాయడం జరిగింది 1257 మంది నియామక పత్రాలు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ..రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలో మరో భారీ నియామక ప్రక్రియ పూర్తయింది. ఒకేసారి 1,257 మంది ల్యాబ్ టెక్నీషియన్లకు (గ్రేడ్–2) నియామక పత్రాలను అందజేసే బృహత్తర కార్యక్రమం మంగళవారం కోటిలోని ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా వేగంగా ఈ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2024 సెప్టెంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయగా, 2025 నవంబర్ నాటికి నియామక ప్రక్రియను పూర్తి చేశామన్నారు. మొత్తం 23,323 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా, 1257 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. డీఎంఈ పరిధిలో 764, డీపీహెచ్‌లో 300, టీవీవీపీలో 180, ఎంఎన్‌జేలో 13 మందికి పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. "ఒకప్పుడు రోగి లక్షణాలను బట్టి వైద్యం చేసేవారు. కానీ నేడు రోగ నిర్ధారణ జరిగిన తర్వాతే చికిత్స ప్రారంభిస్తున్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు ఇచ్చే రిపోర్టులే డాక్టర్లకు ప్రామాణికం. వైద్య వ్యవస్థకు మీరు కళ్లు, చెవుల్లాంటి వారు. మీ రిపోర్టుల్లో కచ్చితత్వం ఎంతో ముఖ్యం. ఎన్ఏబీఎల్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ ల్యాబ్స్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ల్యాబ్ టెక్నీషియన్లు తీసుకోవాలి" అని మంత్రి పేర్కొన్నారు. గణేష్ నాయక్ మాట్లాడుతూ.. నా యొక్క బాధ్యతను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకునే విధంగా ముందుకు కొనసాగుతానని తెలియజేయడం జరిగింది

# వెల్దుర్తి గ్రామ ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలి



కైట్ ఫెస్టివల్ లో జాగ్రత్తలు పాటించాలి . వెల్దుర్తిగ్రామ సర్పంచ్ డి ఆదర్శ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నాలా చెరువు శ్రీనివాస్ జనవరి 14 2026 మెదక్ జిల్లా వెల్దుర్తి .. గ్రామ సర్పంచ్ ఆదర్శ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ ఆదర్శ కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.



# అద్దంకిరవికుమార్‌నీపరామర్శించిన మల్లు నందిని విక్రమార్క

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిది ఇరుగు పుల్లారావు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గాయపడి చేతికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటునందున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్కఅద్దంకి రవికుమార్ నివాసానికి విచ్చేసి అద్దంకి రవికుమార్ కుటుంబ సభ్యులను కలసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.శస్త్ర చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు.తొండల గోపవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించినందుకు అభినందనలు తెలియజేశారు. త్వరగా కోలుకొని పార్టి కార్యమాల్లో చురుకుగా పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# సంక్రాంతి క్రీడాటోర్నమెంట్ ఘనంగా ప్రారంభం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 14 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,పెద్ద గొట్టుముక్కల గ్రామంలో సంక్రాంతి సంబురాలల్లో భాగంగా క్రికెట్ పిపిఎల్ సీసన్ = 2 పోటీలను టాస్ వేసి ప్రారంభించిన శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి మరియు గ్రామ సర్పంచ్ యం.నవీన్. ఎస్సై మాట్లాడుతూ చదువుతోపాటు, క్రీడారంగంలో కూడా రాణించాలని యువతను ఉద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ మహేష్ గౌడ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లక్ష్మణ్,హరీష్,గణేష్, కానిస్టేబుల్ మహేందర్,విష్ణు వర్ధన్ రెడ్డి మరియు గ్రామ యువకులు,పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆదేశాల తో-మిషన్‌భగీరథ నీటీ వాటర్ ట్యాంక్ శుద్ధికరణ



చిల్ప్వూర్ మండలం జనవరి 14ప్రజా గొంతుక తెలుగు దినపత్రిక రిపోర్టర్ గుగులోతు రమేష్ నాయక్ కొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆదేశాలతో ఎర్రకుంట తండాలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను క్లిన్ చేసిన 8 వ వార్డు సభ్యులు గౌరగళ్ల రాజు అలాగే యూత్ అసోసియేషన్ కార్యదర్శి గుగులోతు రాము నాయక్ ఇద్దరు కలిసి వాటర్ ట్యాంక్ ను శుభ్రంగా కడిన తర్వాత వారు మాట్లాడుతూ గ్రామంలో మనం రోజు వాడే నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలియజేస్తూ అలాగే గ్రామ మహిళాలు ఇల్లుల్లో కావచ్చు అలాగే వీధుల్లో కావచ్చు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా శుభ్రం చేసి గ్రామ మున్సిపాలిటీ సిబ్బంది వారికి వారంలో రెండు సార్లు అందజేయాలని కోరుకుంటున్నామని తెలిపారుఅలాగే గ్రామంలో ఈ సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా మన ఊరిలో ఈ రోజు వాలీబాల్ పోటీలు మరియు మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాము. రేపు క్రికెట్ పోటీలు నిర్వహించబడతాయి. ప్రస్తుతం వాలీబాల్ పోటీల కోసం జట్లు సిద్ధం చేయబడుతున్నాయి. ఆసక్తి ఉన్న యువత, క్రీడాకారులు గోదాం దగ్గరకు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వినమ్రంగా కోరుకుంటున్నాము. ఈ పండుగను అందరం కలిసి ఆనందంగా జరుపుకుందాం.వాలీ బాల్ విజేతకు 2016 రూపాయలు బహుమతిగా అందజేయడం జరుగుతుంది

# దివంగత కామునిగోనయ్య సేవలు చిరస్మరణీయం.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్ జనవరి 14 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,గోమారం గ్రామంలో నేడు దివంగత నేత జాతీయ మచ్యకారుల రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ కాముని గోనయ్య గారి నాల్గవ వర్ధంతి సందర్బంగా గోమారం గ్రామంలో అయన విగ్రహానికి అయన కుటుంబం మాజీ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు కాముని విజయలక్ష్మి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాజిరెడ్డి, విచ్చేశారు. గ్రామ స్థానిక నాయకులు నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి,గ్రామ సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు,మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి,పాక్స్ మాజీ డైరెక్టర్ నర్సింలు పంచాయతీ సభ్యులు, వేణుగోపాల్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగరాజు, చెంద్రయ్య ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు గోగికర్ సుధాకర్ పాల్గొని దివంగత నేత కాముని గోనయ్య గారి ఆశయాలను కొనియాడారు. ప్రజలతో అయన కుంటువంటి సానిహిత్యని, పెదప్రజల కొరకు అయన చేసిన సేవలను గుర్తు చేసారు.గతంలోరాష్ట్ర మాజీ మంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే మదనరెడ్డి సహకారంతో గోమారం గ్రామానికి జీడిమెట్ల డిపో బస్సులను వేయించిన ఘనత దివంగత నేతకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సికింద్లపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,నాయకులు రాజిరెడ్డి నర్సింగ్, నవీన్,గడ్డం రాజు,బిక్షపతి,వడ్డె వీరేష్,శీను,గోపాల్,యాదయ్య,రాజేందర్,శ్రీకాంత్, బిక్షపతి,శ్రీనివాస్ రెడ్డి,పూల్ సింగ్ చంద్రారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉసిరిక పల్లి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 14: మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం రోజున స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉసిరిక పల్లి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి, మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుష్మ, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు గ్రామంలోని ప్రధాన వీధులు,కాలువలు, పరిసరాలను పరిశుభ్రంగా చేశారు.పండుగ వేళ గ్రామం పరిశుభ్రంగా, గ్రామం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో ఈ శ్రమదానం చేపట్టినట్లు సర్పంచ్ అన్నారు.పండుగ పూట గ్రామస్తులంతా ఏకమై పారిశుద్ధ్య పనులలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పల జనార్దన్ రెడ్డి, గుండు వేణు కుమార్ గుప్తా, ప్రసాద్ చారి,నీరుడి కృష్ణ,పోతరాజు నరేందర్, గ్రామ సఫాయి కార్మికుల పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పండగను మండల ప్రజలు ఆనందంగా జరుపకోవాలి.



శివంపేట.ప్రజా న్యూస్,జనవరి 14: మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఉన్నారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజాను ఉపయోగించకుండా, సాధారణ దారం తోనే భద్రంగా పతంగులు ఎగురవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి, పతంగులు ఎగురవేయాలని చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని మండల ప్రజలకు బండారి గంగాధర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# క్రీడాకారులకు అన్నప్రసాద కార్యక్రమం కడల భాస్కర్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్ పేట్ గ్రామంలో ఐదు రోజులుగా.. ఏపీఎల్ క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ ఆడుతుండడంతో.. అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడాల భాస్కర్ మాజీ వార్డ్ నెంబర్ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు నీరటి మల్లేష్ ఈ సందర్భంగా.. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారులకు అన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ప్రతి సంవత్సరం కూడా ఇలానే చేస్తానని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామ ఏపీఎల్ క్రికెట్ మరియు గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కొండగట్టులో కన్నుల పండుగాగోదాదేవికళ్యాణం



ప్రజా గొంతుక / మల్యాల జనవరి 14 ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం గోదాదేవి (ఆండాళ్ తల్లి) కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు ఈ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం నుండే స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం, కళ్యాణ మండపంలో గోదా రంగనాథుల కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య జరిపారు. భక్తుల జయజయధ్వానాల మధ్య అమ్మవారికి మంగళసూత్ర ధారణ గావించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ , ఆలయ అర్చక బృందం, మరియు అధికారులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా గుమ్మడవెల్లి గ్రామ

# సర్పంచ్ పల్స మహేష్ గౌడ్



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్స మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ సొంత డబ్బులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మొదటగా వీధి దీపాల ఏర్పాట్లలో పాలకవర్గం పనిచేయడం జరుగుతుందని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తాం అంటూ డ్రైనేజ్ సమస్యలు రోడ్ల సమస్యలు ఎలాంటివి మా దృష్టికి వచ్చిన వెంటనే మా పాలకవర్గం పూర్తిగా వార్డులలో తిరుగుతూ సమస్య పరిష్కారం చేయడమే గ్రామ లక్ష్యంగా ముందుకు సాగుతామని మండల కేంద్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు పనులలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు దగ్గరుండి పనులు చూసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా పత్రిక విలేకరులకు తెలియజేశారు

# పండగను ప్రజలు ఆనందంగా జరుపకోవాలి. మాజీ కార్పొరేటర్ దాన గళ్ళ అనిత యాదగిరి





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక న్యూస్ బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ శ్రీ దానగళ్ళ అనిత యాదగిరి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలనిముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజాను ఉపయోగించకుండా, సాధారణ దారం తోనే భద్రంగా పతంగులు ఎగురవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి, పతంగులు ఎగురవేయాలని చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని మండల ప్రజలకు దాన గళ్ళ యాదగిరి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగ్గులపోటీనిర్వహించిన దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య





ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: దాంపూర్ గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ సర్పంచ్ చేగొండ కొమురయ్య ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో మహిళలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ మొత్తం రంగవల్లులతో అలంకరించారు. మొదటి బహుమతి కుమ్మరి నర్మద, రెండవ బహుమతి చెలుకల రమ్య, మూడవ బహుమతి నాంపల్లి దివ్యశ్రీ గెలుపొందారు. ముగ్గురు మహిళ జడ్జ్ ల సమక్షంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికిధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలు సర్పంచ్ కొమురయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు.



## క్రీడాకారులకి బ్యాట్స్ పంపిణి నర్సింగాపూర్ యంగ్

# అండ్ డైనమిక్ లీడర్ చెవుల నరేష్

ప్రజాగొంతుక భీమారం మండల ప్రదినిధి చంద్రశేఖర్ నాంపల్లి:భీమారం మండల నర్సింగాపూర్ యూత్ పిల్లలకు నర్సింగాపూర్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ చెవుల నరేష్ యాత్ పిల్లలు క్రికెట్ బ్యాట్స్ కావాలని కోరడంతో తక్షణమే స్పందించి తను వంతు సహాయంగా సొంత ఖర్చులతో 5000/-రూపాయలు విలువ గల రెండు బ్యాట్స్ యూత్ పిల్లలకు కొనిచ్చారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సేవలో ఎల్లప్పుడూ కొనసాగుతానని పేర్కొన్నారు.

# గత బి ఆర్ ఎస్ హయాములోనే క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి డాక్టర్ రాజా రమేష్





బి ఆర్ ఎస్ కార్యాలయంలో కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి మున్సిపాలిటీ శ్వేత పత్రం విడుదల చేసిన పార్టీ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాడ రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం. లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ హాయంలో మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందాయి అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది చేతి కుల వృత్తులకు చేయూతని అందించి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలతో ఆడబిడ్డల ఖండలో ఆనందం నింపింది. నాడు 3000కు పైగా సింగరేణి ఇండ్ల పట్టాలతో పట్టణానికి పునర్జీవం పూసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ ది రామకృష్ణాపూర్ పట్టణం సింగరేణికి పుట్టుక మున్సిపాలిటీ ముట్టుక రెండుకి చెడ్డ రేవడిలా తయారైంది అడిగేవాడు లేడు పట్టించుకునే వాడు అంతకన్నా లేడు బిఆర్ఎస్ హాయంలో పనులు ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్మశాన వాటిక డిస్టిక్ స్పోర్ట్స్ అథరిటీ మహిళా భవన్ కమ్యూనిటీ భవనాలు రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలను నేటి కాంగ్రెస్ సర్కారు రాజకీయ కక్షతో నిలిపివేసి ప్రజలను ఇబ్బంది పెడుతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పట్టణంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ రోడ్లు విద్యుత్ దీపాలు ఓపెన్ జీవులు చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్లు త్రాగునీరు ఇళ్ల పట్టాలు బాల్క ఫౌండేషన్ సేవలు పేదలు నిరుద్యోగులకు చేయూతనిచ్చాయి ఇలా అనేకం మన హాయంలో పురుడు పోసుకున్నాయి ఎలక్షన్ల రాకతో పనులకు బ్రేకులు పడ్డాయి ఆనాటి నిధులు తాలూకు పనులే నేడు కొనసాగుతున్నాయి అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, అలుగుల సతయ్య, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, జిలకర మహేష్, పారుపల్లి తిరుపతి, అనిల్ రావు, గడ్డం రాజు, జక్కన బోయిన కుమార్, బొమ్మ భూమయ్య గౌడ్, పైతర్ ఓదెలు, ఆర్నె సతీష్, లక్ష్మ రెడ్డి, శ్రీనివాస్ , రామిడి లక్ష్మీకాంత్, కొండ కుమార్, చంద్ర కిరణ్,గోనె రాజేందర్, దబ్బేటి సంతోష్ , దేవి సాయి క్రిష్ణ, కుర్మ దినేష్, ఆశనవేణి సత్యనారాయణ, టైలర్ రాజు,జాన్ రాజు,రాంశెట్టి లక్ష్మణ్, పిల్లి సధి పాల్గొన్నారు

# కుక్కలపై విష ప్రయోగం కలకలం - మంత్రి వాకిటి శ్రీహరికి ఫిర్యాదు

కామారెడ్డి /పాల్వంచ. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో చోటుచేసుకున్న కుక్కలపై విష ప్రయోగంతో సామూహిక మృతి ఘటనలపై సామాజిక కార్యకర్త మధుసూదన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి ఫిర్యాదు చేశారు.ఈ ఘటనకు సంబంధించి మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఖీ×= చీశీ. 5/2026 నమోదు అయినప్పటికీ, ఇప్పటివరకు నిందితులపై అరెస్టులు జరగకపోవడం గమనార్హమని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.వందల సంఖ్యలో కుక్కలు మృతి చెందడం జంతు క్రూరత్వానికి పరాకాష్టగా మారిందని, ఇది ప్రెవేన్షనఫ్ ఆఫ్ క్రల్టీటో అనిమల్స్ యాక్ట్ -- 1960 మరియు అనిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనలకు విరుద్ధమని వివరించారు.విష ప్రయోగం వల్ల ప్రజారోగ్యానికి కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ, ఘటనపై అధికార యంత్రాంగం తగిన స్థాయిలో స్పందించలేదని ఆరోపించారు.ఈ వ్యవహారంపై బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అలాగే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరినట్టు తెలిపారు.ఖ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15
జనవరి2026



# భోగి సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలువెల్లువెత్తాయి

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో గ్రోమోర్ మేనేజర్ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రజలకు, రైతులకు, వినియోగదారులకు మేనేజర్ తరపున పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సంక్రాంతి పర్వదినాలు రైతుల జీవితాల్లో ఆనందం, సుభిక్షత నింపాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొని గ్రోమోర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు....




# అక్రమ లేఅవుట్ హద్దు రాళ్ల తొలగింపు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండలంలోని గురువన్న పేట గ్రామ శివారులో ఎలాంటి అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన అక్రమ వెంచర్ లోని హద్దురాలను బుధవారం పంచాయతీ కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జహంగీర్ గౌడ్, ఉప సర్పంచ్ సతీష్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పాశం గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు తెలంగాణ రాష్ట్రం ప్రజలకు నల్గొండ జిల్లా ప్రజలకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రంపోడు మండలం పాశం వారి గూడెం గ్రామానికి చెందిన పాశం గోపాల్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రజల జీవితాల్లో మకర సంక్రాంతి పండుగ సుఖసంతోషాలు నింపాలని కోరుకున్నారు మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు నింపాలని నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని ఆకాంక్షించారు సిరి సంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలని అన్నారు



# మాణిక్యమ్మగూడా లో ప్రీమియర్ లీగ్6 ఎంపిఎల్ మ్యాచ్ ప్రారంభం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ గూడ లో.. ప్రీమియర్ లీగ్6 ఎంపిఎల్ 2026 మ్యాచ్ ని ప్రారంభించారు ఈ యొక్క మ్యాచ్ 14-01-2026 నుండి15-01-2026 వరకు కొనసాగుతుందని తెలిపారు దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుంది కావున గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ మరియు ఉపసర్పంచ్ దేవరంపల్లి దయాకర్ రెడ్డి వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్లు ఉపసర్పంచ్ లో మరియు మాజీ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు విచ్చేసి గ్రామ క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది గ్రామ సర్పంచ్ పద్మ కృష్ణ గ్రామ ప్రజలందరికీ భోగి,మకర సంక్రాంతి, కనుమ, పండుగ శుభాకాంక్షలు గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది




# నిత్య అన్నప్రసాదంకు విరాళం.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి మహారాజ పోషకులుగా తమ వంతు ఆర్థిక సహాయంగా ఉప్పల కోటేశ్వరరావు కరీంనగర్ వాస్తవ్యులు రూ. (100116/-) అందజేశారు. నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి దేవాలయం తరపున స్వామి వారి శేష వస్త్రం, ప్రసాదం, మరియు చిత్రపటాన్ని, వేద ఆశీర్వచనం ను ఆలయ అర్చకులు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్లన్న కులదైవమని, అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు నీల చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్ అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.



జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 14:మెదక్ జిల్లా ప్రజలకు, చేగుంట మండల ప్రజలకు, జగ్గయ్యపేట ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ భోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు.ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు. ప్రజలందరికి శుభం చేకూరాలని,ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు ద్రుష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని బుడ్డా భాగ్యరాజ్ సూచించారు.




# రసూలాబాద్ లో భోగి మంటలు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండల కేంద్రంలోని రసూలాబాద్ ప్రాథమిక పాఠశాలలో భోగి మంటలు నిర్వహించారు. విద్యార్థులు గాలిపటాలు ఎగరవేశారు. భోగి పండుగను సంతోషంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో చైనా మాంజా దారాన్ని , వాడొద్దని సూచనలు చేశారు. మామూలు దారాన్ని ఉపయోగించాలన్నారు. అందరూ సంక్రాంతి పండుగను సంతోషాల మధ్య జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్, కూడిక్యాల శ్రీనివాస్, మానుపాడు మహిపాల్ సంతోష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన గండీడ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు

గండీడ్ జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో కమ్మరి బాలమ్మ నిన్న సాయంతం మరిమంచినా విషయం తెలుసుకొని. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ గండీడ్ గ్రామ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అంత్యక్రియలకు 8100 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, వార్డు మెంబర్ హస్నాబాద్ చంద్రయ్య, గ్రామ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ర్యాకం కేశవులు ప్రవేట్ లెక్చరర్ గ్రామ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ ఎండి బాబ్రీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆర్ బాల వర్ధన్ రెడ్డి, కటికే రాజు ,హస్నాబాద్ ఎల్లయ్య, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# అచ్చంపేటలో నాగుపాము పట్టివేత -- స్నేక్ క్యాచర్ సుమన్ సేవలకు ప్రశంసలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని 10వ వార్డు వెంకటేశ్వర కాలనీలో నరసింహ ఇంట్లోకి నాగుపాము ప్రవేశించడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్నేక్ క్యాచర్ సుమన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యంత నైపుణ్యంతో నాగుపామును సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం పామును అటవీ ప్రాంతానికి తరలించి విడిచిపెట్టారు. సుమన్ ఒకవైపు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తూ, మరోవైపు స్వచ్ఛందంగా ప్రజలను పాము కాటు ప్రమాదాల నుంచి రక్షిస్తూ సేవలందిస్తున్నారు. సమయానికి ఆయన చేసిన చర్య వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని కాలనీవాసులు తెలిపారు.ప్రభుత్వ బాధ్యతలతో పాటు సమాజ సేవను సమర్థంగా నిర్వహిస్తున్న సుమన్‌ను స్థానికులు అభినందిస్తూ, ఆయన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం

# 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: హైదరాబాద్ సోమాజిగూడలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాజీ కేంద్రమంత్రి స్వర్గీయులు గడ్డం వెంకటస్వామి కుమారుడు తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ, గనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో వారిని నివాసం గౌరవ మంత్రి ఘనంగా సన్మానించి అనంతరం ఆయన చేతుల మీదుగా 2026 నూతన క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్, కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్టన్నా యాదవ్, గౌరవ అధ్యక్షులు కొండన్న యాదవ్, ఎంకే రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ రమేష్, సతీష్ యాదవ్, నరేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

గండీడ్ జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లాగండీడ్ మండలం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కొమిరెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడిన్సులను అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆపదలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం భరోసనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పగిడ్యాల సర్పంచ్ కర్రె కిష్టప్ప, మాజీ సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రాజు నాయక్, లక్ష్మారెడ్డి,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మలేకాడి వెంకటయ్య, శాఖ వెంకటయ్య,రవీందర్,రాజు, వెంకటేష్,అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు



18న జిల్లాకు రేవంత్ రెడ్డి రాక....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఏదులాపురం మున్సిపాలిటీ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏదులాపురం మున్సిపాలిటీ కూసుమంచి పరిధిలో జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ మాట్లాడుతూ. నర్సింగ్ కళాశాల సమీపంలో హెలీప్యాడ్‌ను డీజీసీఏ ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలని అక్కడ అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సీఎం కాన్వాయ్ కోసం అత్యుత్తమ వాహనాలను ఎంపిక చేయాలని ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేక వైద్య బృందం 108 వాహనాన్ని వెంట ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వివరించేందుకు శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లాలో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస రెడ్డితో పాటు ఇరిగేషన్ ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# జిల్లావారి పద్మశాలి ఆదేశంతో క్యాలెండర్ ఆవిష్కరణ.

ప్రజా గొంతుక చేర్యాల : పట్టణంలోని జిల్లా పద్మశాలి సమాజం డాక్టర్ కస్తూరి సతీష్ ఆదేశానుసారంగా మార్కండేయ దేవాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దూడెపు వెంకటేశం, జిల్లా సభ్యుడు నాగుల వెంకటేశశీ చేతుల మీదుగా పద్మశాలి సమాజం ను క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేదవారికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా పనిచేస్తామని అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. మరియు కొత్తగా గ్రామ ఉపసంపర్చులుగా ఎన్నికైన గుర్జకుంట ఉప సర్పంచ్ మలిపెద్ది మురళి మరియు సుంచనకోట ఉపసర్పంచ్ మట్టిపల్లి ఆగయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌంటర్ ఆడెపు నరేందర్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు మహేష్, కార్యదర్శి గోనె శివకుమార్ , కోఆర్డినేటర్ నాగుల యశ్వంత్, ఇప్పకాల మల్లేశం, ఆడెపు పవన్, తాటి శ్రీనివాస్, ఘాట రవీందర్, కుడిక్యాల నరేష్, కుడిక్యాల మోహన్, బొడ్డు సంతోష్, బింగి శ్రీనివాస్, కొంగరి శ్రీధర్ దాదాపు 150 పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు. అలాగే సుంచనకోట గ్రామానికి చెందిన పద్మశాలీలు, ముస్త్యాల గ్రామానికి చెందిన పద్మశాలీలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దుమ్ముగూడెం మండలంలోని పలు ఆలయాల్లో

# వైభవంగా శ్రీకృష్ణ గోదా కళ్యాణం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా పవిత్ర పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంతో పాటుగా మండలంలోని దుమ్ముగూడెం ఆత్మా రామచంద్ర స్వామి వారి దేవస్థానం, లక్ష్మీనగరం దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీకృష్ణ గోదా కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ఆఖరి రోజు కార్యక్రమంలో భాగంగా స్వామివారికి అమ్మవారికి 30 వ పాశురం విన్నపం చేశారు. అనంతరం ఆలయంలో శ్రీకృష్ణ గోదా కళ్యాణ కార్యక్రమంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, యోత్రధారణ, రక్షాబంధన, యజ్ఞోపవీత ధారణ, స్వామి వారి అమ్మవారి ప్రవర్లు, మహా సంకల్పం, మంగళాష్టకాలు, జిలకర బెల్లం సమర్పణ, మాంగల్య పూజ, మాంగల్య ధారణ, స్వామివారికి అమ్మవారికి ఆశీర్వచనం మంగళహారతి తదితర విశేష కార్యక్రమాలు వేద మంత్రోచరణల నడుమ కన్నుల పండుగ కళ్యాణ కార్యక్రమాన్ని ఆలయ వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రసాద నివేదన కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా నిర్వహించిన కళ్యాణాన్ని కనులారా తిలకించగా.. ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు ఆలయ సిబ్బంది అందరూ కలిసి కళ్యాణ తంతును ఘనంగా నిర్వహించారు.



# తపస్ పల్లి లో ముగ్గుల పోటీలు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండల కేంద్రంలోని తపాస్పల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భముగా గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట కనకరాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, అందంగా ఇంటిముందు ముగ్గులు వేయాలని అన్నారు. ముగ్గులు పోటీలో గెలిచిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను సర్పంచ్ అందజేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులను కూడా గ్రామ సర్పంచ్ అందించారు.ఈ కార్యక్రమంలో మూలుగు నర్సింలు, వార్డు సభ్యులు కంకణాల నందు, కొండపాక లచ్చవ్వ, కంకణాల భాగ్య, మూలుగు చంద్రమౌళి, గుర్రాల నరసింహులు, కంకణాల ప్రవీణ్, కంకణాల నరేష్, ఏల ప్రవీణ్, లకుడబోయిన నరేష్ మరియు మాజీ సర్పంచ్ ఈగ యాదయ్య గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కంకణాల సాయిబాబు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందచేసిన సర్పంచ్.

ప్రజ గొంతుక జనవరి (14)కాల్వ శ్రీరాంపూర్ : ముగ్గులు మన సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలుస్తాయని సర్పంచ్ తుల మనోహర్ రావు అన్నారు బుధవారంసంక్రాంతి పర్వదిన సందర్భంగా మొట్లపల్లి లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతిని కాపాడడంతోపాటు,సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు కనువిందుగా సాగాయి, ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి 2000 విలువగల మొదటి బహుమతి, 1000 రూపాయల విలువగల ద్వితీయ బహుమతి, 500 విలువల తృతీయ బహుమతితో పాటు, పోటీలో పాల్గొన్న 23 మంది మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మల సుమలత సదయ్య, వార్డు సభ్యులు మానస, పోచాలు, రమేష్, సంపత్, జి పి వో స్వాతి, ఏఈఓ స్పందన, సిరిసిల్ల ఏ ఆర్ ఎస్సై శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దొమ్మటి రవి, కారోబార్ సంగతి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుమ్మన్‌పేట గ్రామంలో అభివృద్ధి

## పనులు -- సర్పంచ్ పుట్ట సురేష్‌కు ప్రశంసలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూరు మండలం తుమ్మన్‌పేట గ్రామ పరిధిలోని శ్రీశైలం హైవేపై తుమ్మన్‌పేట గేట్ నుంచి ఉప్పర్‌పల్లి గేట్ వరకు రోడ్డుపైకి విస్తరించిన కంప చెట్లు వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయి. అలాగే తుమ్మన్‌పేట స్టేజీ సమీపంలో అచ్చంపేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై కల్వర్ట్ వద్ద కూడా చెట్లు రోడ్డుపైకి రావడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ఈ సమస్యలపై గ్రామస్థులు, వాహనదారులు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన తుమ్మన్‌పేట గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్ తక్షణమే చర్యలు చేపట్టి, జేసీబీ సహాయంతో వార్డ్ మెంబర్లు, గ్రామ యువకుల సహకారంతో కంప చెట్లను పూర్తిస్థాయిలో తొలగింపజేశారు.ఇదే క్రమంలో గత పది రోజుల క్రితం తుమ్మన్‌పేట గేట్ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చి రోడ్డును సురక్షితంగా మారుస్తూ ప్రజలకు ఊరట కలిగించారు. అలాగే రహదారికి అడ్డుగా ఉన్న ప్రమాదకరమైన చెట్లను కూడా తొలగింపజేసి గ్రామ అభివృద్ధికి మరింత దోహదం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండి పనిచేస్తున్న సర్పంచ్ పుట్ట సురేష్ నాయకత్వం యువ సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. తుమ్మన్‌పేట గ్రామం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకు సాగుతుందనడానికి ఈ చర్యలే ప్రత్యక్ష నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.



# రామ్ సాగర్ లో వాలీబాల్ క్రీడోత్సవాలు.

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండలంలోని రామ్ సాగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువతకు వాలీబాల్ క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజ్యలక్ష్మి మల్లారెడ్డి మాట్లాడుతూ యువత ఈ కార్యక్రమంలోప్రోత్సహిస్తుందనిఅలాగే యువతకు అన్ని రంగాల్లో వాలీబాల్ క్రీడలతో పాటు అన్ని రకాల కార్యక్రమాలన్నీ కూడా నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడోత్సవాలకు మొత్తం ఎనిమిది టీములు పాల్గొనగా రెండు టీములు గెలిచారు. గెలిచిన విజేతలకు రెండు వేల బహుమానం మరియు ప్లేయర్లకు షీల్డ్ అందించారు. రన్నర్ అప్ కు వెయ్యి రూపాయల బహుమానం తో పాటు షిల్డులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లారెడ్డి మరియు వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు గుండా చంద్రం, అక్కనపల్లి ప్రవీణ్ రెడ్డి, అక్కనపల్లి సత్తిరెడ్డి, అక్కెనపల్లి జైపాల్ రెడ్డి, దొడ్ల నరసింహారెడ్డి,దువ్వల కనకయ్య, తాడూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.యాదవ సంఘం, చత్రపతి శివాజీ యూత్, అంబేద్కర్ యూత్ వారి సహకారంతో క్రీడలను నిర్వహించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15 జనవరి2026

## స్వామివారికి వీర బోనం సమర్పణ....



ప్రజాగొంతుక భీమదేవరపల్లి:– హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భోగి పండగను పురస్కరించుకొని, దేవాలయ అర్చకులు అరుణ యంత్ర పారాయణ చేసి చండీ హోమం నిర్వహించారు.. కడిపికొండ, దామెర శాలివాహనులు (కుమ్మరులు) ప్రతి సంవత్సరం వారి ఆనవాయితీ ప్రకారముగా వీరభద్రస్వామి వారికి వీర భోనం చేసి నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వీర బోనం సమర్పించారు. వీరభద్ర స్వామి వారిని బ్రహ్మోత్సవ సమయంలో దర్శిస్తే సకల బాధలు తొలగి వారి కుటుంబాలకు స్వామి ఆశీర్వాదం కలుగుతుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్, వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామాల సునీత, ఉత్సవ కమిటీ చైర్మన్ అశోక్ ముఖర్జీ, ఆలయ ఈవో కిషన్ రావు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు..





## నూతన వార్డ్ మెంబర్లను సన్మానించిన నరేష్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో1 వార్డ్ సభ్యులు ఎర్ర సువర్ణ అంజయ్య ,2 వ వార్డ్ సభ్యులు ఎర్ర మహేష్ లను పిపల్ పహాడ్ గ్రామానికి చెందిన సిలివేరు నరేష్ బుధవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి ఫోటో అందజేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొండ యాదగిరి వార్డ్ మెంబర్ గట్టు మల్లేష్,దోసపాటి అశోక్ గౌడ్,ఎర్ర అర్జున్,తాళ్ల రమేష్,ఎర్ర యాదగిరి,ఎర్ర దానయ్య, చిదిగుళ్ల నవీన్,ఎర్ర గౌతమ్ దానయ్య పాల్గొనడం జరిగింది.



## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జోగు అంజన్న

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్నరాష్ట్ర ప్రజలకు కవులకు కళాకారులకు గాయకులకు తొలి దశ మలిదశ ఉద్యమకారులకు రాజకీయ నాయకులకు అధికారులకు స్నేహితులకు పత్రికా విలేకరులకు సోషల్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులకు తెలంగాణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు ఒక పత్రికా ప్రకట నాలో తెలియజేశారు.వారు మాట్లాడుతూ ప్రతి ఒకరు ఆరోగ్యంతో,పాడిపంటలతో,మంచి సంపాదనలతో సంతోషంగా ఉండాలని తెలియజేశారు



## భోగి పండుగ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ పట్టణం లో భోగి పండుగ సందర్భంగా మార్నింగ్ వాకింగ్ బ్యాచ్ ఆధ్వర్యంలో భోగి పండుగ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పక్కన భోగి మంటలు ఘనంగా వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ హాజరై మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండించి ఎంతో సంతోషంగా పండుగ జరుపుకుంటారు మహిళా సోదరీమణులు ఇంటి ముంగట రంగురంగుల తోటి ముగ్గులు వేసి ఆనందంగా మరియు పిల్లలు గాలిపటాల తోటి ఆనందంగా భోగి సంక్రాంతి కనుము పండుగలను జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మార్నింగ్ బ్యాచ్ మార్నింగ్ బ్యాచ్ అధ్యక్షులు వెల్తూరి జంగయ్య బత్తుల విప్లవ కుమార్ కాసుల వెంకటేశం గోపగోని లక్ష్మణ్ చింతల ప్రభాకర్ రెడ్డి మెట్టు రామచంద్రారెడ్డి వినీల్ ఓంకార్ పుట్ట ప్రవీణ్ ఉష్కాగుల వెంకటేశం కళ్లెం నాగరాజు జరంగి రాజు జటంగి రవి జక్కర్తి శేఖర్ తూర్పునూరు సాయికుమార్ చింతకింది గణేష్ బాలగోని మణికుమార్ సత్య వర్ధన్ రెడ్డి సిద్ధగోని ఉపేందర్ కాసర్ల శ్రీనివాస్ రెడ్డి బండి వెంకట్ రెడ్డి పాక చిరంజీవి పానమల్ల సుల్తాన్ బొంగు గణేష్ డబ్బేటి పోటు రవి పంతంగి అఖిల్ బత్తుల సారధి గంగనబోయిన వెంకటేష్ బత్తుల వికాస్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గోదా రంగనాథ కళ్యాణం.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని గత నెల రోజులు గా కొనసాగిన ధనుర్మాసవ్రతం నేడు శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో అశేష భక్తుల సమక్షంలో వైదిక సాంప్రదాయం లో సుమారు దాదాపుగా 1000 మంది భక్తులతో కోలాటం నృత్యాలతో జై శ్రీమన్నారాయణ నామస్మరణ తో అద్భుతంగా జరిగింది. కళ్యాణకట్టలుగగా కల్కి రమేష్ మారిపడగా వెంకటేష్ నాగమల్ల బాలరాజు బండి గోవర్ధన్ దంపతులు వ్యవహరించారు. వైదిక కార్యక్రమాలు రాజు స్వామీ రాము హరీష్ బన్ను నిర్వహించారు. అన్నప్రసాద వితరణతో ఈ కార్యక్రమంను ముగించారు.

## వాటర్ ఫీల్టర్ ను ప్రారంభించిన సర్పంచ్



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) ఖైతాపురం గ్రామ త్రాగునీటి కోసం ఫిల్టర్ ఓపెంగ్ చేయడం.జరిగింది.ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వేల్మ రామ లింగేశ్వర్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ పెరుమాండ్ల లింగస్వామి మరియు 1వ వార్డు మెంబర్ వేల్మ మమత మధుసూదన్ రెడ్డి మరియు 2వ వార్డు మెంబర్ తగరం నాగరాజు మరియు 3వ వార్డు మెంబర్ శ్రీమతి గోప్పబోయిన అలివేలు మల్లయ్య మరియు 4వ వార్డు మెంబర్ ముద్దం చింటు 5వ వార్డు మెంబర్ గోపనబోయిన స్వప్న కొమురయ్య 7వ వార్డు మెంబర్ పిసాటి ఉపేందర్ రెడ్డి 8వ వార్డు మెంబర్ గుడ్డేటి ముత్తమ్మ గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య పక్కీరు రాంరెడ్డి గోపనబోయిన రాములు పక్కీరు పాపిరెడ్డి ముద్దం మల్లేష్ గారు, గ్రామ యువకులు మహిళలు చిన్నలు పెద్దలు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో మునుముందు అభివృద్ధి పనులు చేస్తాం అని పాలక వర్గం తరపున సర్పంచ్ పేర్కొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణమహోత్సవం

గార్లబయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 1 4 గార్ల మండల కేంద్రంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు అచ్యుతాచార్యులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విశేష పూల అలంకరణతో, పట్టు వస్త్రాలతో అలంకరించిన గోదా రంగనాథ స్వాములు భక్తులకు దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పార్వతి హతీరం నాయక్ దంపతులు, పరుచూరి కుటుంబరావు-కనకమ్మ దంపతులు, మాజీ సర్పంచ్ బన్సీలాల్-పద్మావతి, వేణుగోపాల్-కవిత, సతీష్ కుమార్-ఉమ, రంగారావు-తరంగిణి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు పాలేరు లింకు కెనాల్ జీవో98, ను రద్దు చేయాలని

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 1 4నిరసనగా కళ్లకు నల్ల రిబ్బన్ కట్టుకొని నల్లజెండాలతో నిరసన ప్రదర్శన ధర్నా,గార్ల మండలంలోని దాదాపు 50, సంవత్సరములుగా మున్నేరు ప్రాజెక్టు, నిర్మాణం చేసి నాలుగు ఐదు మండలాలకు సుమారు 35000 ఎకరాలకు ఉపయోగపడే ప్రాజెక్టును నిర్మించి సాగునీరు తాగునీరు అందించాలని, ఏజెన్సీ ప్రజలను ఆదుకోవాలని అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తుండగా, కావాలని ప్రస్తుతం పరిపాలించే పాలకులు వారి వారి నియోజకవర్గాలలో ఓట్ల కొరకు సీట్ల కొరకు జీవో 98 అనే జీవో తెచ్చి గార్ల దగ్గర నుండి మున్నేరు నీరు కావాలని సీతారామ ప్రాజెక్టులో కలిపి పాలేరు, సత్తుపల్లి, ఏరియాకు నీళ్లు తీసుకు వెళ్లడాన్ని ఖండించుతూ, ఈ విధంగా చేయడం వల్ల గార్ల ప్రాంతం మొత్తం ఎడారి అవుతుందని ఆందోళనతో జనవరి 14న బుధవారం రోజున ఈరోజున గార్ల మెయిన్ బజార్ అయిన నెహ్రూ సెంటర్ నందు మున్నేరు జలసాధన సమితి గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా కండ్లకు నల్లని రిబ్బన్స్ కట్టుకొని జెండాలతో నిరసన ప్రదర్శన చేసి ధర్నా నిర్వహించడం జరిగినది. జలసాధన కమిటీ కన్వీనర్ గంగావతి లక్ష్మణ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ ఈ జీవో గార్ల మండల ప్రజలకు రైతులకు సాగునీరు తాగునీరు లేక ఎడారి ప్రాంతంగా తయారవుతుందని కావున ఈ జీవన రద్దు చేసి పాత మున్నేరు ప్రాజెక్టు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సాంక్షన్ అయినటువంటి ప్రాజెక్టును వెంటనే నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ నాయకులు లాయర్ విశ్వ, కందునూరి శ్రీనివాస్, శక్రు నాయక్, జడ సత్యనారాయణ, పానుగంటి రాధాకృష్ణ, అజ్మీర వెంకన్న, కట్టబోయిన శ్రీనివాస్, ఈశ్వర్ లింగం, ఇర్రి రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ బాలాజీ రామకృష్ణ (వెంకటేశ్వర స్వామి) కళ్యాణ పత్రిక ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్ లో గల శ్రీ అలివేలు,పద్మావతి సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షలు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉష్కగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి, బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి,కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు,గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య,యాదయ్య,చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దీప్ల నాయక్ తండాలో వెలుగురేకలు..



కరెంటు పనులు ప్రారంభించిన సర్పంచి అంజలి భరత్ నాయక్ కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలో ని దీప్ల నాయక్ తండాలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచి అంజలి భరత్ నాయక్ గిరిజన కుటుంబాల కోసం రోడ్లపై వేగంగా కరెంటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో ప్రజలు నాపైన నమ్మకం ఉంచి గ్రామ ప్రథమ పౌరురాలిగా ఓట్లు వేసి గెలిపించారు. తండ ప్రజల అవసరాల నిమిత్తము వారి బాగోగులను అర్థం చేసుకొని గ్రామంలో కరెంటు సమస్యలతో సతమతమవుతున్న గ్రామ ప్రజలకు వెలుగు దివ్వాలు అందించే విధంగా కరెంటు పనులను ప్రారంభించానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలలో బాధ్యత యుతంగా పని చేస్తానని, గ్రామ ప్రజల బాగోగులు తెలుసుకొని కరెంటు సమస్యను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సర్పంచి అంజలి భరత్ నాయక్ ను గిరిజన కాలనీ తండ ప్రజలు కొనియాడారు.

# భోగి సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలి



మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల) సామాజిక సమైక్యతకు,జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని,దక్షిణాయణాన్ని ముగించుకొని ఉత్తరాయణంలోకి సూర్యుడు ప్రవేశిస్తూ కాలంలో తీసుకువచ్చే మార్పులకు అనుగుణంగా మన జీవితాలలో పాత ఆలోచనలు తుడిచేసి కొంగోత్త ఆలోచనలతో ముందుకు వెళ్తు ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుతూ తెలుగు ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



# మర్రిముస్త్యాలలో ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక కొమురవెల్లి : మండలంలోని మర్రి ముస్త్యాల గ్రామంలో బోగి సంబరాల్లో భాగంగా రెండవ వార్డు మెంబర్ దార రాజు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి బహుమతి కావటి అంజనీ శ్రీ, భావన, రెండవ బహుమతి కాసుల దేవి ,మూడవ బహుమతి దేవునూరి మానస కి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచి జంగని రవి తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తురాయి నవీన్ గౌడ్ సీనియర్ నాయకులు పుల్లం బిక్షపతి గౌడ్,వంగ గాలి రెడ్డి, మంత్రి శ్రీనివాస్, బెజ్జంకి పద్మ ,తలారి నర్సింలు,చింతల రాములు, ఎంటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యశాఖ కుమంత్రినికేటాయించాలి

– వికసిత్ భారత్ అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలి. – విద్యాకేంద్రీకరణ చేస్తూ – విద్య దూరం చేసేలా మోదీ విధానాలు. – తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి. – విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి. బి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ప్రజా గొంతుక న్యూస్: '( చౌటుప్పల్) దేశంలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. చౌతుప్పల్ మండల కేంద్రంలోని స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై,మాట్లాడుతూ దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను పేద దళిత, గిరిజన,ఆదివాసీలకు చదువును దూరంచేసేందుకు జాతీయ విద్యావిధానం తీసుకుని వచ్చారని తెలిపారు. ఎన్ఈపి పేరుతో దేశంలో 1 లక్ష పాఠశాలలు మూసివేసి, 2.80 లక్షల టీచర్ పోస్టులను నింపకుండా పాఠశాల విద్యను ప్రైవేటు పరం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యలో కార్పోరేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు.. ఉన్నత విద్యలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు పేరుతో విద్యా కేంద్రికరణ కోసం రాష్ట్రల హక్కులు కాలరాసి రాష్ట్రాలతో కనీసం సంప్రదింపులు చేయకుండా వారి హక్కులు లాక్కుంది అని విమర్శించారు. ఈ బిల్లు అంశాలను చూస్తే విద్యరంగం అంతా ఒకే గోడుగు క్రిందకు తెచ్చి యూజీసి,ఎన్సిఆర్టీ,ఏఐసీటిఈ సంస్థలను రద్దు చేసి ఎచ్ఈసిఐ లో ఏర్పాటు చేసి కేంద్రీకరణ చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. ఈ బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయవిద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియామించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి, జిల్లాలో ఉన్నటువంటి గురుకులాలకు సొంతభవనం నిర్మించాలని, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ పూర్తిగా శిథిలా వ్యవస్థలో ఉన్నాయి వాటికి నూతన భవనాలను ఏర్పాటు చేయాలని సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు మిస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమం మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు శ్రవణ్ రెడ్డి,వరుణ్,విక్రమ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# రిటైర్డ్, నూతన ఎంఈఓ లకు ఘన సన్మానం.

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలోని విశ్రాంతి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య, నూతన మండల విద్యాధికారిగా వచ్చిన బైర నరేందర్ లను సామాజిక సేవకులు మల్యాల వేణుమోహన్ గుప్తా, అందే అశోక్, కత్తుల భాస్కర్ రెడ్డి,తుమ్మలపల్లి అనిల్ కలిసి బుధవారం రోజున స్థానిక మండల విద్య కార్యాలయంలో ఘనంగా శాలువాతో,పూలదండ వేసి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్యాల వేణు మోహన్ గుప్తా, అందే అశోకు మాట్లాడుతూ వారి సేవలు వెలకట్టలేనివి అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉసిరిక పల్లి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 14: మెదక్ జిల్లా. శివంపేట మండలం, ఉసిరిక పల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం రోజున స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఉసిరిక పల్లి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుజాత కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సురేందర్ రెడ్డి, మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుష్మ, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు గ్రామంలోని ప్రధాన వీధులు,కాలువలు, పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. పండుగ వేళ గ్రామం పరిశుభ్రంగా, గ్రామం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో ఈ శ్రమదానం చేపట్టినట్లు సర్పంచ్ అన్నారు. పండుగ పూట గ్రామస్తులంతా ఏకమై పారిశుద్ధ్య పనులలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఉప్పల జనార్దన్ రెడ్డి, గుండు వేణు కుమార్ గుప్తా, ప్రసాద్ చారి,నీరుడి కృష్ణ,పోతరాజు నరేందర్, గ్రామ సఫాయి కార్మికుల పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా జగ్గారంలోగ్రోమోర్వారిముగ్గుల పోటీలు ముఖ్యఅతిథిగా సిఐ అశోక్ రెడ్డి హాజరయ్యారు.



అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/15 అశ్వాపురం:మండలంలోని జగ్గారం గ్రామంలోసంక్రాంతి గ్రామపండుగను పురస్కరించుకుని గ్రోమోర్ వారు నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి, జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ, ఉప సర్పంచ్ లంకెల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ,సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి లిసంప్రదాయాలను కాపాడుతూ, మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని సర్పంచ్ తిరుపతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన దీప్తికి మొదటి బహుమతి, కావ్యకు రెండవ బహుమతి, యమునకు మూడవ బహుమతిలను సిఐ అశోక్ రెడ్డి, సర్పంచ్ తిరుపతమ్మ, ఉప సర్పంచ్ లంకెల రమేష్ అందజేశారు. అదేవిధంగా, పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి పండుగ కానుకలు కూడా అందజేసి, వారందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో పాటు మహిళల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో జగ్గారం ఉపసర్పంచ్ లంకెల రమేష్, ఏరియా మేనేజర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ సంపత్, సున్నం రాంబాబు, కంసాని సత్యనారాయణ, చీమల వీరభద్రం, జగ్గారం వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు




# వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన...

ఓఎస్డి వేముల శ్రీనివాసులు..ప్రజాగొంతుక భీమదేవరపల్లి :- భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో గ్రంథలయం ముందు ముల్కనూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం మినరల్ వాటర్ ప్లాంట్ 500 లీటర్ల సామర్థ్యం గల నిర్మించడం కొరకు బుధవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేముల శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచి బాధ్యతలు చేపట్టిన జాలి ప్రమోద్ రెడ్డినీ శాలువాతో సత్కరించి, గ్రామ అభివృద్ధికి కాను కూడా తోడ్పడతానని హామీ ఇవ్వడం జరిగినది..



# వెంకటేశ్వర స్వామి ధనుర్మాస ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

ప్రజాగొంతుక /కేసముద్రం /జనవరి/ 14 శ్రీ భూ నీలా సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలలో నేడు శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబాద్ శాసన సభ్యులు డా" భూక్యా మురళీనాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్,సతీష్,దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు,కృష్ణమూర్తి,చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య కళ్యాణం లో దేవస్థాన అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15 జనవరి2026



## సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే కు వినతిపత్రం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలోని పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామల రవి వర్మ ఆధ్వర్యంలో గౌరారం పంచాయతీ పాలకవర్గం.. బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలైన గౌరారం,లింగాపురం, పైడాకులమడుగు,తాటివారి గూడెం గ్రామాలలో నెలకొన్న విద్య, వైద్య, వ్యవసాయ, సాగు నీరు,త్రాగు నీరు, రోడ్డు ఇలా అనేక రకాల సమస్యల శాశ్వత పరిష్కారం కోసం సంబంధిత శాఖల మంత్రివర్యులను, ప్రజాప్రతినిధులను, అధికారులను సమన్వయ పరుస్తూ తమ పంచాయతీ ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. వినతిపత్రంపై స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేయడం నాయకత్వ లక్షణం అని గౌరారం సర్పంచ్ శ్యామల రవి వర్మను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సున్నం రమేష్, నాయకులు సూర్యనారాయణ,కట్టోజు చంటి,మడివి నారాయణ,ముద్దరాజు, శ్యామల నర్సింహారావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



ప్రజాగొంతుక/ హైదరాబాద్ /జనవరి/ 14 సంక్రాంతి వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పంటలు ఇళ్లకు చేరే సందర్భంగా తెలుగు ప్రజలు భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ పండుగలు మన తెలుగు ప్రజల ఘనమైన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నాయన్నారు.ఇరు తెలుగు రాష్ట్రాలు పాడిపంటలు,భోగభాగ్యాలతో వర్ధిల్లాలని,ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.భోగి మంటలు వేసే,పతంగులు ఏగురవేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర యువతకు హితవు పలికారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కోరుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాసులతో పాటు దేశం నలుమూలల, విదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దోమ వెంకటేష్



చెన్నయ్యకు చార్జింగ్ ట్రైసైకిల్ అందజేతగండీడ్. జనవరి 14ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంబైస్ పల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు గోరెంక చెన్నయ్యకు మహబూబ్ నగర్ జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు దోమ వెంకటేష్ బుధవారం చార్జింగ్‌తో నడిచే ట్రైసైకిల్‌ను అందించారు. లింగాయపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి ఆయనకు మానవతా దృక్పథంతో అందజేసినట్లు వివరించారు. వైకల్యం కారణంగా దైనందిన జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చెన్నయ్యకు ఈ ట్రైసైకిల్ జీవనాధారంగా మారనుందని స్థానికులు పేర్కొన్నారు.ప్రభుత్వ సహాయానికి మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో అవసరమున్న వారికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు వెంకటేష్ ను అభినందించారు. ముఖ్యంగా చార్జింగ్ విధానంలో పనిచేసే ఈ ట్రైసైకిల్ ద్వారా చెన్నయ్య స్వతంత్రంగా తన పనులు నిర్వహించుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ, తనకు ఈ సహాయం అందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తన జీవితంలో ఇది ఒక మరిచిపోలేని సహాయమని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు వచ్చి చేయాలని, పేదలు--వికలాంగుల సంక్షేమానికి సమాజం భరోసాగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ లు దోమ వెంకటయ్య.రాములు.అంజి ప్రవీణ్ కుమార్ బాబు గోపాల్ వెంకటయ్య.దోమ. వెంకటయ్య. భీమయ్య నారాయణ.మొగులయ్య రాములు తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్‌ల పని దారుణ ము 600 కుక్కల మరణమువెనుకమర్మంపంది.

కామారెడ్డి, /మాచారెడ్డి/పాల్వంచ (ప్రజాగొంతుక (ప్రతినిధి. కరుణాకర్) :కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలో కొత్త సర్పంచ్‌ల దారుణ ఎంపిక వెలుగులోకి వచ్చింది. గ్రామాల్లో వీధి కుక్కల బెడదను తొలగించే ముం దుగా విష ప్రయోగం చేసి 600 కుక్కలు చంపేశా రు. ఈ మానవత్వ హత్యకు స్ట్రే ఆనిమల్స్ ఫౌండే షన్ ఫిర్యాదుతో ఐదుగురు సర్పంచ్‌లపై పోలీస్ కేసులు నమోదయ్యాయి.ఘటన స్థలాలు వివరా లు..భవానీపేట, ఫరీద్పేట, వాడి, పాల్వంచ, బండ రామేశ్వర్ పల్లి ఈ ఐదు గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు విషం కలిపిన ఆహారం పంచి కుక్కలను మట్టి చేశారు.గ్రామస్తులు కుక్కల సంఖ్య పెరగడంతో పిల్లలు, వృద్ధులు భయపడుతున్నారని చెప్పుకొ చ్చారు. కానీ ఇది చట్టవిరుద్ధం!ఫౌండేషన్ ప్రతిని ధులు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఆధారాలు సేకరించారు. చట్ట చర్యలు: సర్పంచ్‌లు టార్గెట్పోలీసులు ా్రతీవజవత్ఆశీఅ శీట జతీబవశ్రీవ్ శీ ాఅఱఎఝశ్రీం ాష్ 1960 సెక్షన్ 11 కింద కేసు దాఖ లు చేశారు. ఐదు గురు సర్పంచ్‌లు ఈ దారుణాం శంలో పాలుపంచుకున్నారు. విచారణ ఊరటన అదుపులో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘట నలు పెరుగుతు న్నాయి.జిల్లా స్పందన, ఎన్‌జీఓల డిమాండ్ స్థానికులు: “కుక్కలు రోడ్ల మీద తిరుగు తుంటే ప్రమాదాలు జరుగుతాయి.అంటున్నారు. ఎన్‌జీఓ లు స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్‌లు చేయా లి, విష ప్రయోగాలు ఆపాలి అని డిమాండ్ చేస్తు న్నారు.ఈ ఘటన జంతు హక్కులు, గ్రామీణ పాలనలో మానవత్వం చర్చలకు దారి తీసింది.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



గండీడ్ జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన లింగాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. లింగాయ పల్లి గ్రామానికి చెందిన కత్తెరి గోపాల్ కు చెందిన గేదె బుధవారం మధ్యాహ్నం మేతమేస్తూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద తీగలు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదెలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని గేదె విలువ 90 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.సంఘటన స్థలాన్ని గ్రామ సర్పంచ్ గంగుల పద్మమ్మ సందర్శించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి తక్షణమే నష్టపరిహారము అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## భోగిమకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఓరుగంటి భిక్షమయ్య




అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ జనవరి/15 భోగి, మకర సంక్రాంతి పండుగల సందర్భంగా అశ్వాపురం మండల ప్రజలకు అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అశ్వాపురం మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు ప్రజల మధ్య సౌభ్రాతృత్వాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని ఆయన అన్నారు

## మాజీ కౌన్సిలర్ వనచర్ల విమల, కొండాస్వామి దంపతులఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

భారీగా పాల్గొన్న 24వ డివిజన్ మహిళలు, యువతులుబహుమతులు అందించిన డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ప్రజా గొంతుక న్యూస్ జనవరి 14/ కొత్తగూడెం : కార్పొరేషన్ 24వ డివిజన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ వనచర్ల విమల, కొండా స్వామి దంపతుల ఆధ్వర్యంలో బర్మా క్యాంప్ రామాలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొండాస్వామి విమల దంపతులు ఉత్సాహంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవిప్రసన్న మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని, ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. గతంలో ఇదే ప్రాంతం నుండి తాను కౌన్సిలర్ గా చేశానని తన హయాంలో ఇక్కడ పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పంపిణితో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు చేసానని నేడు డీసీసీ అధ్యక్షురాలి హోదాలో మళ్ళీ బర్మాక్యాంప్ కోదండ సీతారామాలయానికి రావడం ఎంతో ఆనందం కల్పించదన్నారు. అంతేకాక బర్మా క్యాంప్ లోని తన వాళ్ళ మధ్య భోగి పండుగ జరుపుకోవడం మరింత ఆనందాన్ని ఇచ్చిందన్నారు. భోగి పండుగ నాడు ముగ్గుల పోటీలు నిర్వహించిన్నప్పటి బర్మా క్యాంప్ నుండి పెద్ద ఎత్తున మహిళలు, యువతులు కదిలి వచ్చి పాల్గొనడం చూస్తుంటే మాజీ కౌన్సిలర్ విమల, కొండాస్వామి దంపతులకు ఇక్కడి ప్రజలతో ఉన్న ఆప్యాయత స్పష్టమవుతుందని, భోగి పండుగ రోజు వచ్చి ముగ్గుల పోటీలో అధిక సంఖ్యలో పాల్గొనటం వారి ప్రేమకు ప్రతిరూపం అన్నారు. తమ ఆహ్వానం మేరకు 24వ డివిజన్ కు వచ్చి ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 2500 రూపాయలు, రెండవ బహుమతి 2000, మూడవ బహుమతి 1500, 4వ బహుమతి 1000, 5వ బహుమతి 500 తో పాటుగా, 6గురికి కన్సోలేషన్ బహుమతి చీరలను అందించిన దేవి ప్రసన్న కు విమల దంపతులు ధన్యవాదాలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వారందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణంతో పాటు మహిళల ఉత్సాహం, ఐక్యతను ప్రతిబింబిస్తూ ఆనందోత్సాహాలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరిబాబు, ప్రకాష్, రాము, నాగ విజయ, ఆర్కే స్టూడియో రామకృష్ణ, బర్మా క్యాంప్ మహిళ ఆడపడుచులు మరియు తదితరాలు పాల్గొన్నారు.



## మిట్టపల్లిలో విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి.. విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటం వల్లే మృతి చెందిందని బాధిత రైతు ఆవేదన..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని రామానుజవరం విద్యుత్ పీడర్ పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో విద్యుత్ షాక్ తో బుధవారం పాడి గేదే మృతి చెందింది. గ్రామానికి చెందిన కన్నెపోగు పిచ్చయ్య ప్రతిరోజు లాగానే గేదెలను మేత కోసం గ్రామ సమీపంలోని పొలాలకు తోలుకెళ్ళాడు. ఈ నేపథ్యంలో విద్యుత్ ట్రాన్స్ఫారం తక్కువ ఎత్తులో ఉండటం వల్ల షాక్ తగిలి పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సందర్భంగా బాధిత రైతు పిచ్చయ్య మాట్లాడుతూ సుమారు 80వేలు విలువచేసి గేదె విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరారు. విద్యుత్ వైర్లు నాలుగడుగులు ఎత్తులో మాత్రమే ఉన్నాయని, వాటిని ఎత్తు పెంచాలని అన్నారు. ఈ మేరకు ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు.లి

## కాట్రేవుల పండుగ రోజు పశువులను పూజిస్తాం.



సర్పంచ్ రమ రమేష్.ప్రజా గొంతుక జనవరి 14 కాల్వ శ్రీరాంపూర్:మండలం లోని వెన్నంపల్లి గ్రామంలో భోగి పండుగ పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కాట్రేవుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువుల కాపరులకు, రైతులకు సన్మాన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వ్యవసాయంలో తోడ్పడే ఎడ్లను అలంకరించి, వాటి సంక్షేమాన్ని కోరుతూ, తమ పంటలు బాగా పండాలని,ప్రజలందరూ సుఖ సౌఖ్యాలతో ఉండాలని కోరుకుంటు కాట్రేవుల పండుగ నిర్వహించుకుంటామని అన్నారు. అలాగే ప్రతి సంవత్సరము సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి రోజు పశువులను పూజించే అటువంటి కాట్రేవుల పండుగ మన గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమం సర్పంచ్ కలవేన రమ,రమేష్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, పశు వుల కాపరులు తదితరులు ఉన్నరు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వంగరలో చారిత్రాత్మక ఘట్టం :



"భారతరత్న పీవీ వంశస్థుల" "శత వసంతాల వీరభద్ర రథోత్సవం"ప్రజాగొంతుక భీమదేవరపల్లి:- భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు స్వగ్రామమైన వంగరలో చారిత్రాత్మక "శత సంవత్సర వసంత వీరభద్ర రథోత్సవం" నేడు అత్యంత వైభవంగా జరగనుంది. 1926లో ప్రారంభమైన ఈ రథోత్సవం నేటికీ 100 ఏళ్లుగా నిర్విఘ్నంగా కొనసాగుతూ,ఈ ఏడాది 'శతాధిక రథోత్సవం'గా ప్రత్యేకతను సంతరించుకుంది. చారిత్రక నేపథ్యం:గతంలో వంగర గ్రామ భూస్వామి పాములపర్తి వెంకట రంగారావు, రత్తమ్మ దంపతులకు సంతానం లేకపోవడంతో, కొత్తకొండ వీరభద్రుడిని మొక్కుకున్నారు. ఆ దేవుడి కృపతోనే దాయాదులైన పాములపర్తి సీతారామారావు కుమారుడు పి.వి. నరసింహారావును దత్తత తీసుకున్నారు. ఈ శుభ పరిణామానికి కృతజ్ఞతగా 1926 నుంచి వంగర నుండి కొత్తకొండ వరకు రథోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పి.వి. వంశస్థులు నేటికీ ఈ సంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో కొనసాగిస్తున్నారు. ఉత్సవ విశేషాలు: నేడు మధ్యాహ్నం 12:00 గంటలకు వంగరలోని పి.వి. మ్యూజియం ప్రాంగణం నుండి రథోత్సవం ప్రారంభమై కొత్తకొండ వరకు కొనసాగుతుంది. శివసత్తుల పూనకాలు, యాదవ డోలు విన్యాసాలు, మదిగల డప్పుల దరువులు,మహిళల కోలాటాల మధ్య వేడుకగా నిర్వహించనున్నారు. భక్తులు వీరభద్రుడికి మొక్కుగా గుమ్మడికాయలు, బెల్లం, బియ్యం సమర్పిస్తారు. దారిపొడవునా మంగళహారతులతో స్వాగతం పలికి, రథన్ని లాగే ఎద్దులకు జలాభిషేకం చేస్తారు. గతంలో పి.వి. నరసింహారావు, ఆ తర్వాత రాజేశ్వరరావు ఈ బాధ్యతలు నిర్వహించగా, ప్రస్తుతం పి.వి. ప్రభాకర్ రావు (ఛైర్మన్, పి.వి. గ్లోబల్ ఫౌండేషన్) పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పి.వి. సోదరులు మనోహర్ రావు (92) తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ, వందేళ్లుగా ఈ సంప్రదాయాన్ని కాపాడుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సృజన రమేష్, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ యువత, వంశస్థులు కలిసి రథన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుత్ తీగల దృష్ట్యా రథన్ని ఒక అంతస్తుకు కుదించి, రెండు జతల ఎద్దులతో ఊరేగింపు నిర్వహించనున్నారుముగింపు:భావితరాలకు ఈ సంప్రదాయ విశిష్టతను తెలియజేయడమే తమ లక్ష్యమని పి.వి. ప్రభాకర్ రావు, పి.వి. మదన్ మోహన్ తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శతాధిక రథోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు..

## హిందూ సంస్కృతి సంప్రదాయాలు భావి తరాలకు అందిద్దాం







గండీడ్ జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల్ ఆర్ ఎస్ ఎస్ కోస్గి ఖండ సహా కార్యవహా గాజుల కృష్ణయ్య. హిందూ సంస్కృతి సంప్రదాయాలు పండుగల విశిష్టతను భావి తరాలకు అందజెద్దామని ఆర్ ఎస్ ఎస్ కోస్గి ఖండ సహా కార్యవహా గాజుల కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం సల్కర్ పెట్ ఆర్ ఎస్ ఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఉత్సవ వేడుకలకు ముఖ్య వక్తగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన పూర్వీకులు చేపట్టిన ప్రతి పండుగ కార్యక్రమనికి ఒక విశిష్టత ఉందని సంక్రాతి పండుగ ప్రకృతి కీ మమేకమై ఉందన్నారు. మకర సంక్రాతి పాత ధానానికి స్వస్తి పలికి కొత్త ధానానికి స్వాగతశీ పలికే దివ్యమైన రోజు. పంటలతో లోగిల్లు కళకళలాడుతూ లక్ష్మి దేవి ని ఆహవ్వ నించిన రోజు. భోగి,కనుమ, మకర సంక్రాతి వేడుకలు పుణ్యకాలం అయినా ఉత్తరాయణ కాలంలో వస్తాయి. ఇప్పటి నుంచి పుణ్య కాల గతులు ప్రాప్తిస్తాయి. శ్రీ మహా విష్ణువు అవతారంలో వామన అవతారం నాకు భలి చక్రవర్తి మూడు అడుగుల నేలను దానం చేసి వామనుని మూడవ పాదముచే పాతాళమునకు భలి ని అనగాదొక్కిన రోజు ఈ రోజే. గంగా మాతను స్వర్గం నుండి దిగివచ్చి భగీరథుని వెంట పయనించి, సాగరమున కలిసిన రోజు సంక్రాతి దినమే. ఈ రోజు తీసుకునే నువ్వులు బెల్లం అర్ధం స్నేహ బంధం యొక్క కలయిక భోగి పండుగ రోజు చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వాదించడంతో పాటు శనిగలు, రేగి పండ్లు, పూలు నాణ్యలు పోసి పిల్లలు ఆరోగ్యాంగా ఉండాలని శ్రీ మహా విష్ణువు ఆశీస్సులు వస్తాయని ఆశిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గిరామోని శ్రీనివాసులు వి హెచ్ పి గ్రామ అధ్యక్షులు స్వయం సేవకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఇఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్



అల్లందేవిచెర్వు పాఠశాల భవనానికి శంకుస్థాపన ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్)ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా, సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ గెలుపు కోసం ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం ఒకే గది ఉండటం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన, సౌజన్య రాజుగౌడ్ గెలిచిన నెల రోజుల్లోపు పాఠశాల భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుంటూ భవన నిర్మాణ పనులకు బుధవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక పేదవారు అప్పులు చేసి మరీ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించే దుస్థితి మారాలన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం నా వంతు సాయం చేసే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ భవనం పూర్తయిన తర్వాత అల్లందేవిచెర్వుతో పాటు నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని ఆయన కోరారు. ఇక్కడ మెరుగైన విద్య అందేలా సర్పంచ్, ఎంఈఓ బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ చెప్పిన సమయానికే పాఠశాల భవనం పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అల్లందేవిచెర్వు, నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాల విద్యార్థులకు ఎంతగానో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్,సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, వివిధ గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు ఉప్పల రమేష్ గౌడ్, కత్తుల వాసు,ముక్కర్ల కవిత స్వామి యాదవ్, కిరణ్,కట్కూరి భాస్కర్ గౌడ్,ఎలిజాల శీను,వివిధ పార్టీల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి. సుర్వి సురేష్ గౌడ్, ఏర్పుల రాజేష్, గుండు జంగయ్య గౌడ్,వార్డు సభ్యులు వంటల సువర్ణ, సుర్వి కృష్ణవేణి,సుర్వి వినోద్ కుమార్ గౌడ్,అంతటి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పిటిసి పద్మ మేఘ నాయక్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 14 జనవరి 2026. వరంగల్ జిల్లా , నర్సంపేట మండల మాజీ జెడ్పిటిసి అజ్మీర పద్మ మేఘ నాయక్,మాదన్నపేట మాజీ ఎంపిటిసి ఉడుగుల రాంబాబు,నాగూర్లపల్లె మాజీ సర్పంచ్ గంగడి తిరుపతిరెడ్డి, కొత్తకొండ రాజు,మాదన్నపేట మున్నూరు కాపు పెద్దమనిషి బొల్లోని రజీరు,హర్ష నాయక్ తండ మాజీ ఉపసర్పంచ్ బానోతు సమ్మయ్య,బానోత్ ప్రేమ్ సింగ్,యూత్ నాయకులు వీరబోయిన మహర్షి పుట్ట రాజశేఖర్ ఆకుల శేఖర్,ఆకుతోట కుమార్,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గారు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## బిల్లుపాడు గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ క్యాలెండర్ ఆవిష్కరించిన నార పోగు ప్రసాద్.

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ , మండల పరిధిలో వెంకటగిరి (బిల్లుపాడు) గ్రామం లో జూనియర్ ఎన్టీఆర్, ఫ్యాన్స్ క్యాలెండరు ను డివి కాలనీలో నారపోగు ప్రసాద్ క్యాలెండర్ ఆవిష్కరించారు. తదనంతరం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాట్లాడుతూ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఈ తరానికి ఆయన ఒక రోల్ మోడల్ అని ఫ్యాన్స్ అన్నారుఈ కార్యక్రమంలో తల్లాడ మండల జూనియర్ ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులునారపోగు విజయ్ తారక్ , కంత్రి రాజేష్ ,ప్రభాకర్, నరసింహారావు, వారాల అజయ్, సీతయ్య,జూనియర్ఎన్టీఆర్అభిమానులుఅధికసంఖ్యలో పాల్గొని యొక్క కార్యక్రమాలు విజయవంతం చేశారు.



## మల్లన్న దర్శించుకున్న సిద్దిపేట సిపి.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట సిపి పెరుమల్ రష్మీ దర్శనం చేసుకున్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి శేష వస్త్రంను, మరియు ప్రసాదమును స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్ ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## - నేతోనే పల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ

- గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని నే తోని పల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమంలో కొన్ని బహుమతులు బహుకరించడం జరిగింది. మొదటి బహుమతి ఎన్ఎస్ఎస్ కార్యకర్తలకు 1000 /-రెండో బహుమతి తండా గ్రామ యువతకు 700/- రూపాయలు మూడో బహుమతి 500/- రూపాయలు గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయకులు చేతుల మీదుగా అందజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15
జనవరి2026



# పెద్దవార్వాల్ కబడ్డీ టోర్నమెంట్ ఘన విజయం

గండీడ్ జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం పెద్దవార్వాల్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో ఆతిథ్య గ్రామం పెద్దవార్వాల్ జట్టు విజేతగా నిలిచి గ్రామ ప్రజలను గర్వపడేలా చేసింది.ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన శివ్వని అంజి టీమ్ ప్రత్యర్థులను మట్టికరిపించి ఫస్ట్ ప్రైజ్‌ను సొంతం చేసుకుంది. ఆట ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన శివ్వని అంజి టీమ్ ఆటగాళు తమ నైపుణ్యం, సమన్వయంతో ప్రేక్షకులను అలరించారు.అదే విధంగా కఠిన పోటీలో పోరాడిన ఈటే ఆనంద్ టీమ్ మంచి ఆటతీరుతో సెకండ్ ప్రైజ్‌ను దక్కించుకుంది. చివరి వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ఈటే ఆనంద్ టీమ్ ఆటగాళ్లు ప్రతిభను చాటుకున్నారు.ఈ టోర్నమెంట్‌లో క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటలను తిలకించారు. కావలి రవికుమార్ గారు క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, బహుమతులు అందజేసి అభినందించారు.ఈకార్యక్రమంలో. గ్రామ పెద్దలు ఈటే చెన్నయ్య, ధ్యానమోని అజిలయ్య, బోయిని వెంకటయ్య, గొల్ల చౌడయ్య, డి కృష్ణయ్య శివాజీ, ఈడిగి వెంకటేష్ గౌడ్, వెంకట్ యాదవ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలి



ఏలే చంద్రశేఖర్ జ్యోతి రెడ్డిబిజెపి రాష్ట్ర నాయకులు వలిగొండ జనవరి 14 ప్రజా గొంతుక సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని బిజెపి రాష్ట్రనాయకులు ఏలే చంద్రశేఖర్ జ్యోతి రెడ్డి అన్నారు సామాజిక సమైక్యతకు జీవన సంస్కృతికి ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని దక్షిణాయనాన్ని ముగించుకొని ఉత్తరాయణం లోకి సూర్యుడు ప్రవేశిస్తూ కాలంలో తీసుకువచ్చే మార్పులకు అనుగుణంగా మన జీవితాలలో పాత ఆలోచనలు తుడిచేసి కొత్త ఆలోచనలతో ముందుకు వెళుతూ ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుతూ ఏలే చంద్రశేఖర్ జ్యోతి రెడ్డిప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు



# కుర్నవల్లి సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఉప సర్పంచ్ ఇనుపనూరి సుహాసి ని సత్కరించిన విశ్వబ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి...

ప్రజాగొంతుక న్యూస్;//సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ మండల కోశాధికారి గంటల వెంకటాచారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఇనుపనూరి సుహాసి ని బ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి ప్రత్యేకంగా, శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి వెంకట కోటారెడ్డి, శివారెడ్డి, ఎక్కిరాల పాపులు, ఇనుపనూరి వీరస్వామి, యూత్ నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 14 జనవరి 2026.గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.బాపునగర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిక.బాదావత్ మేగ్య మాజీ సర్పంచ్.బాదావత్ రాజేందర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు.1వ వార్డు మెంబర్ రాజా , 3వ వార్డు నెంబర్ భాస్కర్ , 4వ వార్డు మెంబర్ భూక్య శారద రాజు , మాజీ వార్డ్ మెంబర్ బోడ నరేష్.కొర్ర బాలు. కొర్ర రవి విద్య కమిటీ సభ్యులు. డప్పు వాగ్య విద్య కమిటీ ప్రెసిడెంట్. అంగోతు రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. భానోత్ మోహన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు.హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమావడంతో కాంగ్రెస్ పార్టీని వీడుతున్న నాయకులు ,కార్యకర్తలు.నర్సంపేట నియోజకవర్గం కెసిఆర్ పాలనలో , మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం అని భావించి నర్సంపేట మున్సిపాలిటీ మరియు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు తండాలలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరుతున్న నాయకులు , కార్యకర్తలు.కోర్ర హతిరం బాదావత్ రాజు పార్టీ నాయకులు బాదావత్ హరిలాల్ అజ్మీర బాలు అంగోత్ రాంసింగ్ బానోత్ వెంకటేశ్వర్లు బానోత్ వెంకన్నబాబు బాదావత్ సంతోష్ అంగోత్ రాజశేఖర్ యూత్ అధ్యక్షులు అంగోత్ విజయ్ అంగోత్ అరవింద్కొర్ర అరుణ్ కొర్ర లచ్చ గ్రామ కుల పెద్దమనిషి గుగులోతు బిచ్చ అజ్మీర దస్రుభూక్య గోపాల్ తదితరులు ముఖ్య నాయకులు పార్టీలో చేరినారు.చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోజు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న , మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ , మాజీ ఎంపీపీ, సర్పంచ్లు. మాజీ సర్పంచులు, మండల నాయకులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు, వార్డు మెంబర్లు. యూత్ నాయకులు, పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఉమర్ సాహెబ్, మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్థంగా నిరుపేదలకు100 దుప్పట్లు పంపిణీ..- గ్రామ సర్పంచ్,

## ఉపసర్పంచులను సన్మానించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ రామాలయం గుడి దగ్గర మస్తాన్ అండ్ బ్రదర్ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులైన ఉమర్ సాహెబ్-- మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్ధకంగా నిరుపేదలైన ప్రజలకు 100 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. దుప్పట్లు పంపిణీ చేసిన మస్తాన్ అండ్ బ్రదర్స్ కి గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఎక్కిరాల శేషమ్మ, ఉప సర్పంచ్ ఇనపనూరి సుహాసి ని ప్రత్యేకంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాల్వాలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎస్.కె మస్తాన్, ఎస్.కె మదర్ సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, వృద్ధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అమీనాబాద్ నూతన కమిటీ ఎన్నిక.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 14 జనవరి 2026.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం , అమీనాబాద్ గ్రామంలో , మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బి ఆర్ ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు గా మరాటి రాజు , అమీనాబాద్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షునిగా మురహరి రంజిత్ ను ,ఉపాధ్యక్షులుగా నలమాస కృష్ణ, బరిగెల శివకుమార్ ప్రధాన కార్యదర్శి గా అమ్మ వినోద్ కార్యదర్శి గా ,కడారి రాకేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శీలం వెంకటేశ్వర్లు,

## కార్యవర్గ సభ్యులు:

1.నాంపల్లి శ్రీను2.మంగళగిరి రమేష్ 3.మేడి రాకేష్ 4.కంకల రాకేష్ 5.సౌరపు కరుణాకర్ 6.అన్న పవన్ 7.పెంతల రాజవర్ధన్ 8.శీలం నవీన్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికకు ఇన్చార్జిలుగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ మురహరి రవి,మాజీ ఎంపీటీసీ కడారి సాయిలు. ముదుసు శ్రీకాంత్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో , గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పల్లకొండ తిరుపతి,అన్న రమేష్ వార్డ్ మెంబర్ అమ్మ రాసి-మహేందర్, ఎర్ర రాజన్న, మరాఠి రవి, అమ్మ రవి, బుర్రి యాదగిరి, కడారి బీరయ్య బరిగెల కుమార్, పొన్నాల రాజు, నాంపల్లి రాజు, నాగేంద్ర చారి, గోవిందు సంపత్, మరాటి కుమారస్వామి, శీలం శంకర్,హర్ష మహేందర్, అమ్మ విజేందర్, మేడి సతీష్ అయిత సందీప్, ప్రభాస్, బాధ్యులు,వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, యూత్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# భోగి పండుగ ను పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు

ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నరసింహ ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం,ధర్మాజీగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహ బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని ధర్మోజి గూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భోగి పండుగ భోగభాగ్యాలు తీసుకురావాలని.ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రూ.15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధికి కార్యాచరణ

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క...... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటి పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం15 కోట్ల రూపాయల వ్యయంతో మధిర పట్టణంలో అభివృద్ధి పనులకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సి.ఎం. బుధవారం మధిర పట్టణంలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం 15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌళిక వసతుల కల్పన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్ ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్ పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు మధిర మండల తహసీల్దార్ రాంబాబు ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# విద్యుత్ శాఖ సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: విద్యుత్ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గృహజ్యోతి, రైతులకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను లబ్ధి పొందుతున్న రైతులకు సందేశ లేఖలను దుమ్ముగూడెం మండల విద్యుత్ శాఖ అధికారులు మండల పరిధిలోని ప్రజలకు బుధవారం పంపిణీ చేశారు. గృహజ్యోతి, ఉచిత విద్యుత్ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధిదారులకు అందుతున్న ప్రజా ప్రయోజనాలపై స్పష్టత ఇవ్వటమే ఈ కార్యక్రమ లక్ష్యం అని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి ఈ ప్రభాకర్ రావు,ఏఈ మోహన్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ నర్సింహా రావు, లైన్ ఇన్స్పెక్టర్స్ ఉదయ్ రత్నకుమార్, రాజయ్య, లైన్మెన్లు వెంకటేశ్వర్లు, కృష్ణ, అసిస్టెంట్ లైనమెన్లు రామచంద్ర రావు, చిన్నరామయ్య, అన్మెన్డ్ నర్సింహా రావు, స్పాట్ బిల్లింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగకు మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు ఇంటి కి వెళ్ళి గంగిరెద్దు తో ఆటలు ఆడించి న బసవన్నలు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ లో భోగి పండుగ సందర్భంగా భోగి మంటలతో యువత ఆటలు ఆడుతూ సంక్రాంతి పండుగ కు ముగ్గులతో ప్రతి ఇంటి ముందూ చాలా చక్కగా వేసుకొని సరదాగా కుటుంబ సభ్యులతో గడపటం జరిగింది.భోగి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు తల్లాడ లో మాజీ ఏఎంసి చైర్మన్ ధూపాటి భద్ర రాజు మండల ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దేధిప్యమనంగా వెలిగే భోగి మంటలు మీకు మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.అని అన్నారు వారి ఇంటి వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో గడిపారు గంగిరెద్దుతో బసవన్నలు కొద్ది సేపు పండుగ పూట ఆడించడం జరిగింది. ఈ పండుగ వేళ ప్రతి ఒక్కరికి మంచిగా కలిసి రావాలని రైతులకు పండి పంటలతో కొత్త సంవత్సరం లో పంటలు మంచిగా పండాలని కొరుకున్నారు.

## గాగిళ్ళాపుర్ లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు! అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు!!

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి14::మద్దూరు(దూల్మిట్ట) స్థానిక మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనకచంద్రం ఆధ్వర్యంలో బుధవారం గ్రామ పంచాయితీ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సాహంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారిలో, మేక అక్షయ, బోయిని చేతన, బోయినీ స్రవంతి, గుడిస స్వర్ణ, ఏలూరి సాత్విక, మీస మానస, బోయిని అర్చన, బండి రుచిత, తాటికొండ శ్రీలక్ష్మి, బస్వరాజు వినోద, లు ఉన్నారు. వీరిలో ప్రథమ స్థానం, మరియు ద్వితీయ స్థానం, త్వితియ స్థానం, గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తదుపరి అందరికీ పలు బహుమానాలు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## తెలగవరం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ. న్యాయ నిర్ణయితగా విచ్చేసిన తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కటికి. కృష్ణవేణి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితగా విచ్చేసిన తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కటికి. కృష్ణవేణి గారిని శాలువాతో సత్కరించి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో విజేతలుగా గెలిచిన ఆడపడుచులకు తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి మరియు తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా విజేతలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉప సర్పంచ్ సిలివేరు నరసింహారావు, తూము నరసింహారావు, తూము అనంతరావు,తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## భోగి పండ్లు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దగ్గుల.శ్రీనివాస రెడ్డి దంపతులు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మాజి గ్రామ పంచాయతీ విడిసి చైర్మన్ దగ్గుల. శ్రీనివాస రెడ్డి దంపతులు బోగి పండుగ సందర్భంగా వారి నివాసం లో మనవడు మనవరాళ్ల కి బోగి పండ్లు పోసి శ్రీకర్ రెడ్డి, మైహిత రెడ్డి లను చిన్నారులను ఆశీర్వదించినారు. కుమారుడు ఉమేష్ రెడ్డి సింధు దంపతుల కుమార్తె , పుల్లారెడ్డి సౌమ్య రెడ్డి దంపతుల కుమారుడు లకు బోగి పండ్లు పోసి తాతయ్య నాయనమ్మ, శ్రీనివాసరెడ్డి లలిత కుమారి దంపతులు కోడళ్లను, మనవడు మనవ రాళ్ళను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సబ్యులు దగ్గుల. నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## హెబ్రోన్ చర్చిలో సన్రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

జగిత్యాల జిల్లా జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల పట్టణంలో నర్సింగాపూర్ బైపాస్ రోడ్ లో గల హెబ్రోన్ చర్చిలో సన్రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది వైద్య శిబిరంలో ఉచితంగా బిపి షుగర్ మరియు ఈసీజీ ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరిగింది తధానంతరం వచ్చినటువంటి పేషెంట్లకు మందుల పంపిణీ చేయడమైనది ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని జగిత్యాల పట్టణ ప్రజలు మరియు పలు గ్రామాల నుండి ప్రజలు సద్వినియోగపరుచుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ హరివిక్రమ్ డాక్టర్ రత్న ఎంబిబిఎస్ డాక్టర్ సందీప్ కంటి వైద్యనిపుణులు మరియు డాక్టర్ వేణు ఆర్థోపెడిక్ లు పాల్గొని ఉచితంగా వైద్యం నిర్వహించారు సుమారు 600 మంది వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు మరియు చర్చి పాస్టర్ అబ్రహం మరియు సంఘ పెద్దలు మోహన్ రావు సామేలు సందీప్ రావు అంజయ్య మాదారం సురేందర్ లు పాల్గొనడం జరిగింది



# ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 14)సూర్యాపేట:ప్రస్తుతం యువత సంస్కృతి సంప్రదాయాలతో పాటు పండుగలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యానగర్ రామ్మూర్తి హాస్పటల్ దగ్గర భోగి పండుగ సందర్భంగా భోగి మంటలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పండుగ ను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారని అన్నారు. భోగి సంక్రాంతి కనుమ సందర్భంగా అందరి ఇళ్లల్లో శుభాలు జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రతి ఇంట అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే ఏకైక పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు. సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి,గుడిపూడి వెంకటేశ్వర్లు, కందిమల్ల మధుసూదన్, పుట్ట వెంకన్న, బోనగిరి ప్రేమ్ కుమార్, శ్యామ్, లక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసినలింగాల కమల్ రాజు



ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మున్సిపాలిటీలో నేడు ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా మధిర మునిసిపల్ ఎన్నికల మధిర మున్సిపాలిటీ పరిధిలోని 8 మరియు 19 వార్డులలో జరిగిన ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో బాకీ కార్డు విడుదల చేసినారు.ఈ సందర్భముగా మాట్లాడుతూ ప్రచార సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో మాట్లాడుతూ.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 6 అనే 13 బోగస్ హామీలు ఇచ్చిందని దానిలో భాగముగా డిప్యూటీ సీఎం భట్టి ఈ హామీ కార్డు దాచిపెట్టమని ఈ కార్డు లోని హామీలను 100 రోజులలో అమలు చేస్తామని చెప్పి 25 నెలలు అవుతున్న అమలు చేయటం చేత కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు.అలాగే మధిరలో ప్రతి సంవత్సరం ప్రతి వీధిలో సంక్రాంతికి ముగ్గులు పోటీలు పెట్టుకునే వారని దానిని కూడా లేకుండా చేసారని ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించినారు.గతములో కౌన్సిలర్స్ గా గెలిచిన వారిపై ప్రజలలో ఉన్న ఆదరణ చూసి బట్టికి భయం పుట్టి రిజర్వేషన్స్ మార్చి అడ్డదారిలో గెలవాలని కుయుక్తులు పన్నుతున్నాడని అది మధిర డిప్యూటీ చేతగాని తనమని కాబట్టి మీరు బి ఆర్ ఎస్ పార్టి కారు గుర్తు పై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పల్లపోతు వెంకటేశ్వరరావు అరిగే శ్రీనివాసరావు బిక్కి కృష్ణ ప్రసాద్, వైవి అప్పారావు మొండితోక జయాకర్ కొటారు రాఘవరావు ధీరావత్ మాధవి ఆళ్ల నాగబాబు పరిశ శ్రీనివాసరావు చీదిరాల రాంబాబు అబ్దుల్ కురేష్ షేక్ జాన్ సైదా వీరంశెట్టి సీతారామయ్య కాలసాని స్వామి యన్నం శెట్టి శివకుమారి ఆవుల రామకృష్ణ సంపసాల మల్లేశ్వరి ఆవుల రుక్మిణి తాటికొండ అనుమాయమ్మ శంకర్ శెట్టి కామేశ్వరి, తాటికొండ అనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## 33 వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జీ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా భోగి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 14)సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 33 వార్డు బిఆర్ ఎస్ ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భోగి వేడుకలను ప్రారంభించారు.సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని తెలిపారు. అనంతరం భోగిమంటల చుట్టూ తిరుగుతూ వార్డు ప్రజలు, మహిళలు, చిన్నారులు,యువత సందడి చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చెడు ఆలోచనలు, పీడలన్ని భోగిమంటల్లో కలిసిపోవాలని అన్నారు.అందరికీ ఆయురారోగ్యాలు కల్గాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, రామడుగుల శ్రీను, గూడూరు రవి, చామకూరు రవి, కేతిరెడ్డి నవీన్ దండ రవిచందర్ రెడ్డి, మధుకర్, సంతోషి, రాజమణి, సంధ్య, అమృత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15 జనవరి2026

# క్రీడా పోటీలు నిర్వహించిన తీరు స్ఫూర్తి దాయకం - ఎస్సై రాజేష్ రెడ్డి .







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 14 జనవరి 2026.- చెన్నరావుపేటలో క్రికెట్ పోటీలు - హాజరై ఆటలాడిన 15 టీం లు - గెలిచిన అమీనాబాద్ శ్రీకాంత్ టీం - రన్నరప్ గా నిలిచినా పవన్ టీమ్ - బహుమతులు అందజేసిన అతిథులు.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లో చెన్నారావుపేట గ్రామ యువత ఆధ్వర్యంలో సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య సహకారంతో , పిట్టల విజయ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడా పోటీల్లో అమీనాబాద్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ జట్టు విజయం సాధించగా, చెన్నారావుపేట గ్రామానికి చెందిన పవన్ జట్టు రన్నారప్ గా నిలిచింది. ఈ క్రికెట్ పోటీల్లో బెస్ట్ బౌలర్ గా విజయ్,బెస్ట్ బ్యాట్స్మెన్ గా యాకోబ్ నిలిచి బహుమతులు అందుకున్నారు. ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి , సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ , క్రీడా పోటీలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని యువత క్రీడల్లో ముందుండాలని, అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలను మరియు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. అంతేకాకుండా సమాజంలో యువత ప్రాముఖ్యతను సైతం వివరించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ శ్వేత కృష్ణ చైతన్య మాట్లాడుతూ , చెన్నారావుపేట గ్రామ యువత ప్రతి సామాజిక కార్యక్రమంలో ముందుండటం మంచి పరిణామం అని ఎటువంటి కార్యక్రమానికైనా పోలీసులకు తమ సహకారాన్ని అందిస్తామని వారు అన్నారు. ప్రతి అంశంలో చెన్నారావుపేట గ్రామ యువత స్ఫూర్తిదాయకమని వారిని అభినందిస్తూ,యువతకు ప్రతి విషయంలో వెన్నుదన్నుగా నిలుస్తానని వారు అన్నారు. అదేవిధంగా మొదటి బహుమతి పదివేల రూపాయల నగదు అందించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెండో బహుమతిని పిట్టల విజయ జ్ఞాపకార్థం అతని కుమారుడు కుమారస్వామి ఐదువేల రూపాయల నగదును , రెండో బహుమతిగా విజేతలకు అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అంతేకాకుండా బెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ బహుమతులను గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ అందించారు. అంతేకాకుండా క్రీడా మైదానాన్ని వార్డు సభ్యుడు లక్కరాజు సహకారంతో ఆటలకు అణువుగా మార్చారు. క్రీడా పోటీలకు సహకరించిన వారిని చెన్నరావుపేట గ్రామ యువత సత్కరించారు.ఈ కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహించిన చెన్నారావుపేట గ్రామ యువత సభ్యులు ధీరజ్, సాయి వరుణ్, రోహిత్, రాకేష్, సామ్యూల్, సందీప్ కుమార్,డాన్ రాజు, కుశల్, సంతోష్ లను ఎస్ఐ రాజేష్ రెడ్డి మెడల్స్ అందజేసి అభినందించారు.

# జాలపల్లి గ్రామం వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ భగవత్ గీత అవధానం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)జనవరి14::మద్దూరు(దూల్మిట్ట) సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, జాలపల్లి గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ భగవత్ గీత అవధానం, సత్సంగమం చెయ్యడం జరిగింది. తదుపరి విచ్చేసిన భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఇట్టి కార్యక్రమానికి అమ్మపురం మరియు నర్మెట బండ నాగారం



అయినా పూర్ తదితర గ్రామాల భక్తులు మరియు గురువులు విచ్చేసారు. అనంతరం విచ్చేసినటువంటి గురువులకు భక్తులకి జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ శా ఘనంగా సన్మానించి సంభావన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసంఆరోగ్యం

ప్రజా గొంతుక చేర్యాల: క్రీడలతో యువత ఉండడంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మురి ప్రతాపరెడ్డి, సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్బహుమతుల



ప్రధానోత్సవానికిముఖ్యఅతిథిగా హాజరైన జనగామ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు తూముకుంట అంక్షా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై బహుమతులను పంపిణీ చేశారు. రెండు జిల్లాల స్థాయిలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ లో గజ్వేల్ టీం మొదటి బహుమతిని, సిద్దిపేట టీం 2వ బహుమతిని అందుకున్నారు. వారిని నాయకులు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ బానోతు రమేష్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి, చేర్యాల ఎస్సై వేముల నవీన్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణన్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులడు రాజశేఖర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్, చేర్యాల మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయప్రద, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, అసెంబ్లీ సెక్రటరీ అల్లం రవి, మండల అధ్యక్షులు భూమని బాలరాజు,సర్పంచ్ లు తాళ్లపల్లి రమేష్,శెట్టే కొమురయ్య, కొల్పుల భాగ్యలక్ష్మి యాదగిరి, పర్వతం ఎల్లమ్మ చంద్రయ్య, కాంగ్రెస్ ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ చైర్మన్, ప్యాక్ చైర్మన్,దేవస్థాన చైర్మన్,డైరెక్టర్ లు, డైరెక్టర్ ఆత్మ కమిటీ చైర్మన్ నూతన సర్పంచులు, మహిళా కాంగ్రెస్, పాల్గొన్నారు.



# 19వ వార్డులో ఘనంగా భోగి వేడుకలు

వేడుకలలో పాల్గొన్న వార్డు ప్రజలు, మహిళలు ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 14)సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు దారోజు భాగ్యరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సంక్రాంతి పండగను పురస్కరించుకొని భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భోగి వేడుకలను ప్రారంభించారు.అనంతరం భోగిమంటల చుట్టూ తిరుగుతూ వార్డు ప్రజలు, మహిళలు, చిన్నారులు,యువత సందడి చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చెడు ఆలోచనలు, పీడలన్నీ భోగిమంటల్లో కలిసిపోవాలని అన్నారు.అందరికీ అన్ని శుభాలు జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ షేక్ గౌస్, ఎర్ర పృథ్వీ రెడ్డి, కమతం శ్రీకాంత్, కమతం ప్రశాంత్, బన్నీ, పురుషోత్తం, సోమేష్ గౌడ్, సరిత, నవ్య, శ్రీలత,ఉమా, జ్యోతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా శ్రేయస్సే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: ప్రజా శ్రేయస్సే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి, ప్రతి నెల 200 యూనిట్లు ఉచిత విద్యుత్తుని అందజేయడం జరుగుతుందని, ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు 3,593 కోట్లు ప్రజా ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లిస్తుందని తెలిపారు. ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడం కాకుండా ప్రజా ప్రభుత్వ పాలన సంక్షేమ పాలనకు నిదర్శనమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తుందని రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క లబ్ధిదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సందేశా పత్రాలను విద్యుత్ శాఖ పర్ణశాల లైన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ తో కలిసి కే లక్ష్మి పురం గ్రామ ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ నరసింహారావు మోహన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి డా,గడ్డం వివేక్ వెంకటస్వామి దత్తాత్రేయ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్ సోమాజిగూడలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ కేంద్రమంత్రి స్వర్గీయులు గడ్డం వెంకటస్వామి కుమారుడు తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ,గనుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఈరోజు మర్యాదపూర్వకంగా హైదరాబాదులో వారిని





నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి అనంతరం ఆయన చేతుల మీదుగా గొర్రె మేకల వృత్తి పెంపకం దారుల2026 నూతన క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది. అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మేక గొర్రె పెంపకం దారులు ఆర్థికంగా అన్ని రకాల అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను వినియోగించుకొని మరింతంగా స్థిరపడాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరంమాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలుతో సత్కరించిన అనంతరం నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగినది.ఈ రెండు కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్, కోటపల్లి మండల అధ్యక్షులు మద్దూరి గట్టన్నా యాదవ్, గౌరవ అధ్యక్షులు కొండన్న యాదవ్ ,ఎంకే రాజేష్, మ్యూజిక్ డైరెక్టర్ రమేష్, సతీష్ యాదవ్ ,నరేష్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది



# సూర్యాపేట లో జె ఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారభం

బిజెపి జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్,( జనవరి 14)సూర్యాపేట:క్రీడలు శరీరక దృఢత్వంతో పాటు, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జె ఎస్ స్పోర్ట్స్ బాక్స్ క్రికెట్ స్టేడియం ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్నతనం నుంచి క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలో పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రికెట్ స్టేడియాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని ఈ స్టేడియంలో రెండు గంటలకు ఉదయం 900 రూపాయలు, రాత్రి 1100 అని, మూడు గంటలకు ఉదయం 1300 రూపాయలు రాత్రి 1600 అని ఈ అవకాశాన్ని సూర్యాపేట యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల మధు గౌడ్, సలిగంటి నాగయ్య, సలిగంటి ఉప్పలయ్య, నిమనగోటి వెంకట్, రవీందర్, సత్యం, నరేష్, మధు, సత్యం, పోలగాని ఉపేందర్, ఖమ్మంపాటి మధు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముల పల్లె గ్రామంలో అరైవ్ ఆలైన్ లో భాగంగా గుంతలు పూడిక

జగిత్యాల జిల్లా జనవరి 14 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో గల పెట్రోల్ బంక్ దగ్గరలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత కారణంగా దారిన పోయే వాహనాలకు మరియు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారి, ప్రమాదాలకు దారి తీసే విధంగా ఉండడంతో, ప్రజల రవాణా సౌకర్యార్థం దృష్టిలో ఉంచుకొని, అరైవు అలైన్ లో భాగంగా శ్రీరాములపల్లి ఎఎంసి వైస్ చైర్మన్ రాజిరెడ్డి , గడ్డం తిరుపతి ల సహకారంతో ఎం.కృష్ణసాగర్ రెడ్డి ఎస్సై గొల్లపల్లి అట్టి గుంతను కంకర సిమెంట్ తో పూడ్చడం జరిగినది.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## జిల్లా ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన



–జర్నలిస్టు రమేష్ కుమార్జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో సంక్రాంతి పండుగజరుపుకోవాలని జర్నలిస్టు రమేష్ కుమార్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. మరియు సిరులు కురిపించే సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరూ వైభవంగా జరు పుకోవాలి భిన్నత్వంలో ఏకత్వం మాదిరిగా భారతదేశంలో జరుపుకునే అతిపెద్ద పండుగలలో ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి పండుగ అని, ఋతు వులు మారే క్రమాన్ని తెలిపే అత్యంత ముఖ్యమైన పర్వదినం మకర సంక్రాంతి పండుగ అని ఆయన తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని, రైతులకు సకాలం లో తమ పంట చేతికి రావాలని కోరుకున్న ట్లు ఆయన వివరిం చారు. తెలంగాణలో సంక్రాంతి పండుగ అంటే ఒక ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదా యం కలిగినదని ఆయన తెలిపారు.




## ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చే విధానాలు మానుకోవాలి ఏఐకేఎంఎస్

గార్ల బయ్యారం ప్రజా గొంతుక ప్రతినిధి జనవరి 14 కేంద్ర ప్రభుత్వం బిజెపి అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీని నిర్వీర్యపరిచే ప్రతులని దగ్ధం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా గార్ల చాపల మార్కెట్ సెంటర్లో14.1.2026న ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడానికి చట్టం చేసిందని ఇది దుర్మార్గమైనదని దీని రద్దు వల్ల వ్యవసాయ కూలీలు తమ గ్రామాలను వదిలిపెట్టి వలసల కోసం పట్టణాలు బట్టే పరిస్థితి ఏర్పడుతుందని జడ సత్యనారాయణ సక్రు అన్నారు. బిజెపి తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టంలో గత పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం 90% రాష్ట్ర గవర్నమెంటు 10% నిధులు కేటాయించి దని ఇప్పుడు తీసుకొచ్చిన చట్టంలో 60 శాతం 40% తీసుకొచ్చారని ఇది రాష్ట్రాల మీద భారం అని రాష్ట్రం 55 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర మీద పడుతుందని రాష్ట్రంకి బరవైనటువంటి స్థితిలో కేంద్ర గవర్నమెంట్ నిధులు కేటాయించదని దీనివల్ల కూలీలకి నష్టం అని చెప్పారు. అదేవిధంగా కూలీలకు 200 రోజులు పని కావాలని అనేక దశాబ్దాలుగా ఆందోళన చేస్తుంటే 125 రోజులు మాత్రమే కేటాయించిందని ఇందులో 60 రోజులు వ్యవసాయ పనులు ఉన్నాయని పేరుతోన60 రోజులు పని ఉండదని కేవలం 65 రోజులు మాత్రమే పని దొరుకుతుందని పైపెచ్చు కూలీలను మభ్యపెట్టడానికి 125రోజులు అని చెప్పి మోసానికి దిగుతుందని అన్నారు 200 రోజులు పని కావాలని కొలతలతో నిమిత్తం లేకుండా 700 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమట్టపల్లి వీరభద్రం ఇర్రి రవి మాన్య మనోహర్ యరగడ్డ కొండల్ రావు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ గారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్న.

–మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని మార్కెట్ యార్డ్ పక్కన జరుగుతున్న 88 వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆయత చండీ అతిరుద్ర యాగం సీతారా మ సామ్రాజ్యపట్టాభిషేకంకార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బుధ వారం రోజు గద్వాల మాజీ మార్కె ట్ యార్డ్ చైర్మెన్ పచ్చర్ల శ్రీధర్ గౌడ్ స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.స్వామీజీ ని దర్శించుకున్న వారిలో మాజీ మా ర్కెట్ యార్డ్ చైర్మెన్ గడ్డం కృష్ణా రెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, మేడికొం డ ఈరన్న గౌడ్, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి,పాగుంట నవీన్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రధానినా యకత్వంపై మొగ్గు చూపుతూ ముందుకు వస్తున్న యువత

దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పరిపాలనపై యువత ఆసక్తితో ముందుకు వచ్చి మద్దతునిస్తున్నారు. ప్రపంచంలోనే భారతదేశం బలమైన శక్తిగా ఎదిగేందుకు ప్రధానినరేంద్ర మోడీ చూపుతున్న చొరవ పట్ల యువత ఆసక్తిగా ముందుకు వస్తున్నది.ఈ రోజు గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో 8వ వార్డు సంబంధించిన యువకులు బిజెపి పార్టీ నుండి అవకాశం కల్పించాలని పాల మూరు ఎంపీ డీకే అరుణమ్మ గారు, బిజెపి జిల్లా యువనాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ను కలిసి మద్దతు ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో గద్వాల మున్సి పాలిటీ బిజెపి పార్టీ పోటీ చేస్తూ బలమైన శక్తిగా ఎదుగుతుందని పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు. మున్సిపా లిటీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధు లు మంజూరు చేసి ఆదర్శ మున్సిపాలి టీలుగా తీర్చిదిద్దుతుందని తెలిపారు. మహబూబ్నగర్ ఎంపీ డికె.అరుణమ్మ గారి ఆధ్వర్యంలో 37 వార్డులు గద్వాల మున్సిపాలిటిలో అవసరమైన పనుల నిర్వహణ మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వా నిధులు ద్వారా అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్ ,బిజెపి సీనియర్ నాయకుడు రజక నరసింహ 8వార్డు యువకులు ఉన్నారు.



## మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక జనవరి 14 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలం లో మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కొబ్బరిపాడు గ్రామము షాలేము మందిరంలో పాస్టర్ ఫెలోషిప్ మీటింగ్ ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా జరుగు రెండు సంవత్సరంలో మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.నూతన కమిటీలో ప్రెసిడెంట్ టి వీరస్వామి.వైస్ ప్రెసిడెంట్ కె చక్రవర్తి,గౌరవ అధ్యక్షులు ఎన్ మనిషే,గౌరవ సలహాదారులు పాస్టర్ జి రాజారత్నం,కార్యదర్శి ఎం రాజేష్,ట్రెజరర్ ఎస్.ఇమ్మానుయేల్వీరిని ములకలపల్లి పాస్టర్స్ అందరూ కలిసి ఏకాగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.ములకలపల్లి మండలంలో పాస్టర్లగా సమాజంలో అనేక చెడు అలవాటు,మరియు మత్తు పానీయాలకు అలవాటు పడిన యువకులను మంచిగా మార్చాలని,అదేవిధంగా మండలములో మత సామ్రస్యతతో సమాజాన్ని నడిపించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియపరిచారు.

## క్రీడా విజేతలకు బహుమతులు ప్రధానం.





గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ అందజేత.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 14: మెదక్ జిల్లా.శివంపేట మండలం,చంది గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా గ్రామంలో నిర్వహించిన వాలీబాల్,క్రికెట్,కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. విజేతల వివరాలు కబడ్డి మొదటి బహుమతి కొన్నింటి రామకృష్ణ గౌడ్ టీం,రెండవ బహుమతి నల్లవల్లి నవీన్ టీం,క్రికెట్ మొదటి బహుమతి ఊదరి గణేష్ టీం,రెండవ బహుమతి పుల్లగుర్ల రాజేందర్ రెడ్డి టీం, వాలీబాల్ మొదటి బహుమతి కొన్నింటి రామకృష్ణ గౌడ్ టీం, రెండవ బహుమతి సందిల భాస్కర్ టీం,లకు గ్రామ సర్పంచ్ గైనబైటి ప్రవీణ్ గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని, క్రీడాకారులను ప్రోత్సహించడానికి తాను ఎప్పుడు ముందుంటానని, క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు.విజేతలకు తన సొంత డబ్బులతో బహుమతుల దాత పురుషోత్తం రావు. క్రీడాకారులకు పీటీలుగా వ్యవహరించిన బొగ్గుల ఆంజనేయులు,బొబ్బల మల్లారెడ్డి.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సౌజన్య నరేష్,వార్డ్ సభ్యులు అబ్దుల్ అతీఫ్,కర్రె వీరేష్, సంధిలా శ్రీనివాస్ గౌడ్,ఊదరి ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముత్యం రెడ్డి,మాజీ సర్పంచ్ సంజీవా చారి, అంజిరెడ్డి,నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, కౌకూరి సురేష్, భానూరి ఆంజనేయులు, కుమ్మరి గోపాల్, వెంకట్ రెడ్డి,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు, నాయకులు,కార్యకరలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డివైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జనవరి:14 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ, మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలకు యువతులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, మాట్లాడుతూ పండగ వేల, మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, సమాజంలో జరుగుతున్న పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవడం కోసం ఇటువంటి క్రీడలు ఉపయోగపడతాయని, అన్నారు. కుల మతాలకతీతంగా, సోదర భావంతో గ్రామాలలో ప్రజలందరూ కలిసి ఉండాలని, సమాజంలో మహిళల పట్ల యువతుల పట్ల గౌరవంతో మెలగాలని, సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దాడుల యువత చైతన్యశీతో ఎదుర్కోవాలని వారన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న 32 మంది పాల్గొన్నారు.ప్రథమ బహుమతి కుందనపల్లి ఉమా,ద్వితీయ బహుమతి వంగాల భవాని,తృతీయ బహుమతి లంకలపల్లి లక్ష్మమ్మ లతో పాటు పాల్గొన్న వారందరికీ బహుమతులను దాతల సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి లింగారెడ్డి, కందుకూరి కోటేష్,గ్రామ సర్పంచ్ సలీకంటి పద్మ సత్యం, మల్లికాంటి చంద్రశేఖర్, వేంపటి మహేష్, వింజమూరి శివ, లెంకలపల్లి చిన్నా, యశోద, చిట్టీమల్ల నవీన్, వంగల ఫణింద్రచారి,సలీకంటి శ్రవణ్, భరత్,లెంకలపల్లి లక్ష్మమ్మ, నాగమ్మలి, తదితరులు పాల్గొన్నారు



## భోగిమంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలి

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(జనవరి 14)సూర్యాపేట:సూర్యాపేట:రైతుల పంటల పండుగ సంక్రాంతి అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.బుధవారం భోగి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన భోగి మంటల వేడుకల్లో పాల్గొని అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.45వ వార్డు విద్యా నగర్ చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంల, 30వ వార్డులో నాయకులు గాలి సాయి కుమార్ ఆధ్వర్యంలో, 9వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగులతో చిన్నారులు, ముగ్గులతో మహిళలు మురిసే పండుగ సంక్రాంతి అని అన్నారు. భోగిమంటల్లో అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలని అన్నారు.సిరి సంపదలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.చిన్నారులు తగు జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగురవేయాలన్నారు.ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు,పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కెపిఎల్ క్రికెట్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్..

ప్రజా గొంతుక బచ్చన్నపేట: బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో కెపిఎల్(కేశిరెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ఆరె రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు , మెమెంటోలు ఇవ్వడానికి మామిడాల రాములు కుమారుడు భాస్కర్ తన తండ్రి జ్ఞాపకంగా స్పాన్సర్ గా ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం15
జనవరి2026



# కేశిరెడ్డిపల్లిలో భోగి సంబురాలు

## - భోగి మంటలు వేసిన గ్రామస్థులు..

**ప్రజా గొంతుక బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో తెల్లవారుజామునే భోగి మంటలు వేసి, పాత వస్తువులను తగలబెట్టి, కొత్తదనాన్ని ఆహ్వానిస్తూ, మహిళలు యువతులు, రంగుల ముగ్గులు, అలంకరణలతో ఇళ్లను అందంగా తీర్చిదిద్దారు. తెల్లవారుజామున అందరూ ఒక్కటైన వేళా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎంజాయ్ చేశారు. భోగి సందర్భంగా.. రంగురంగుల ముగ్గులతో లోగిళ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. ఈ ఉత్సవాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా సందడి చేశారు.



# రాజకీయ లబ్ధి కోసం జిల్లాపై తప్పుడు ప్రచారాలు...

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** జనగామ జిల్లాను రద్దు చేస్తారన్న ఫేక్ న్యూస్ లను, వదంతులను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సీఎంఆర్ చెక్కును పేద కుటుంబానికి స్వయంగా అందించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లా సాధనలో జనగామ ఎమ్మెల్యే పల్లాకు ఎలాంటి సంబంధం లేదని, సంబంధం లేని వ్యక్తి రాజకీయ లబ్ధి కోసం జిల్లాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.జిల్లాను రద్దు చేస్తున్నారన్న తప్పుడు వదంతులను సృష్టిస్తూ స్వలాభం కోసం ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన కోరారు. జనగామ జిల్లా ప్రజల ఆశయాలకు ప్రతీకగా ఏర్పడిందని, దాని అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జనగామ నియోజకవర్గంలో త్వరలో జరిగే 2 మున్సిపాలిటీ ఎలక్షన్ల లబ్ధికోసం ఇలాంటి రాజకీయాలు చేయడం పల్లా కు వెన్నులో పెట్టిన విద్య లాంటిదని పేర్కొన్నారు. జనగామ జిల్లాలోని 8 మండలాలను ముక్కలు ముక్కలుగా విభజించిన పాపం బిఆర్ఎస్ పార్టీ దె అని ఎద్దేవా చేశారు.చిల్లర రాజకీయాలు మానుకొని జిల్లా అభివృద్ధికి సహకరించాలని కోరారు. జిల్లాలను మరియు నియోజకవర్గాలను ఒకే చోట ఉండి పరిపాలనకు సౌలభ్యంగా ఉండడానికి ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గ సహచరులందరూ రిటైర్డ్ హైకోర్టు జడ్జి లేదా సుప్రీంకోర్టు జడ్జి కమిటీ ఏర్పాటు చేస్తారని, కమిటీ చాలా ద్వారా నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, సిద్దయ్య గౌడ్, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయ మల్లేశం,మహేందర్, ఆత్కూరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు..

- లబ్ధిదారులకు గృహ జ్యోతి పత్రాలు అందజేత....
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యడి శ్రీనివాస్...



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** మకరసంక్రాంతి పర్వదినం సందర్భంగా బచ్చన్నపేట మండల, పోచన్నపేట గ్రామ ప్రజల కు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యడి శ్రీనివాస్ శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను అయన వివరించారు.మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా



జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగాజరుపుకోవాలన్నారు.పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేద ప్రజల అభివృద్ధికి కృషి చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.పోచన్నపేట గ్రామంలో లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం విక్రమార్క మల్లు గారు మంజూరు చేసిన గృహ జ్యోతి పత్రాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు కొయ్యడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఆరు హామీల భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేద ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటును కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, ఈ డబ్బులతో పిల్లల చదువులకు, ఆరోగ్యానికి, కుటుంబాలకు నిత్యవసర సరుకుల అవసరాలకు వినియోగించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు. ప్రజలు చెల్లించవలసిన 3593 కోట్ల విద్యుత్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు ఇది నిదర్శనమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపండు అంజయ్య శివరాములు, జూల కిష్టయ్య, గట్టు మల్లేశం, విద్యుత్ అధికారులు ఏ ఎల్ ఎం మహేష్, విలాసర్ గౌడు, సంఘని రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు...

## సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి



**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం** సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వదినం మకర సంక్రాంతి అని, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి బచ్చన్నపేట మండలం సర్పంచులకు,ప్రజలకు,కార్యకర్తలకు ,నాయకులకు,అధికారులకు,మకర సంక్రాంతి ,కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. పాడిపంటలతో గ్రామాలు మరింత కళకళలాడాలని, ఆధునికతనుసంతరించుకున్నప్పటికీ, మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలనికోరుకుంటున్నానుఅని, ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలని, కష్టజీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలని, సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరొక్కమారు అందరికీ శుభాకాంక్షలు' అని గంగం సతీష్ రెడ్డి తెలియజేశారు